కర్నూలు | నంద్యాల
వార్త
2 జూలై, 2023 ఆదివారం పేజీలు 4

## ఘనంగా శ్రీ రాఘవేంద్రస్వామి మఠం గోల్డెన్ జూబ్లీ వేడుకలు

:- ముఖ్య అథితిగా హాజరయిన గవర్నర్
:- నూతన కళ్యాణ మంటప నిర్మాణానికి భూమిపూజ



**మంత్రాలయం,జూలై 1,ప్రభాతవార్త :** తమిళనాడు రాష్ట్ర రాజధాని అయిన చెన్నై నగరంలోని నంజన్‌గూడలో ఉన్న శ్రీ రాఘవేంద్రస్వామి మఠం గోల్డెన్ జూబ్లీ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలు మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ తిరు ఆర్‌ఎన్ రవి ముఖ్య అథితిగా హాజరయ్యారు.ఈ వేడుకల సందర్భంగా శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా పీఠాధిపతికి,గవర్నర్‌కు భక్తులు ఘనంగా స్వాగతం పలికారు.జ్యోతి ప్రజ్వలన చేసి నూతన కళ్యాణ మంటప నిర్మాణానికిభూమిపూజ చేశారు.అనంతరం పీఠాధిపతి గవర్నర్‌కు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,పట్టువస్త్రాలు, ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

- మీరు వేసిన ఓటే నన్ను ఇంతలా అభివృద్ధి చేయించింది
- ప్రజల సత్‌సంకల్పబలంతోనే వరదలా డోన్ అభివృద్ధి
- ప్లాట్ల రేట్ల కోసమే టిడిపి హయాంలో మున్సిపల్ ఆఫీస్
- టిడిపి నేతల స్వార్థపూరిత పాలనను ఎండగట్టిన మంత్రి బుగ్గన
- రాష్ట్రం చూపు అంతా డోన్‌వైపే
- అన్న మంత్రి ఆదిమూలపు సురేష్
- డోన్‌లో అభివృద్ధి విప్లవంలా జరుగుతోందన్న మున్సిపల్ మంత్రి
- నెరవేరిన డోన్ ప్రజల శతాబ్ది కల..
- రైల్వే అండ్ బ్రిడ్జికి శంకుస్థాపన
- డోన్ మున్సిపల్ ఆఫీస్ భవనం ప్రారంభం...రాష్ట్రానికే ఒక మోడల్

# 'డోన్'లో ఒక్క 'ఓటువిలువ' 'రూ.2300 కోట్లు'



• వివరాలు 2లో



**డోన్, జూలై 1, ప్రభాతవార్త :** డోన్ ప్రాంత ప్రజల శతాబ్దంనాటి కల నేటితో నెరవేరుతోంది. డోన్ పట్టణం అంటేనే ఎవరికైనా గుర్తుకు వచ్చేది పట్టణ నడిబొడ్డునవున్న రెండు రైల్వే గేట్లు. గేట్ల కారణంగా బస్సులు సైతం పట్టణంలోకి రావన్న విషయం డోన్‌మీదుగా వెళ్లే ప్రతి ప్రయాణికుడికి తెలుసు. ఇందుకు కారణం అరగంటకోసారి పడే రైల్వేగేట్లతో విపరీతమైన కాలాయాపన. రెండు గేట్లు వుండటంతో ఎంతో విపత్కర పరిస్థితి. ప్రయాణికుల సంగతి అలావుంటే పట్టణంలో సగం ఊరు గేట్లకు అవతర, సగం ఊరు గేట్లకు ఇవతర ఉంది. దీంతో అనునిత్యం గేట్లమధ్యన ట్రాఫిక్ యుద్ధం జరుగుతూ వుంటుంది. ఇంతటి విపత్కర పరిస్థితికి నేటితో చెక్‌పడింది. సుమారు రూ.12కోట్ల రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి, ఎంపి పోచా బ్రహ్మానందారెడ్డి, కలెక్టర్ జిలానీ తదితర అధికారులు శనివారం వందలాదిమంది ప్రజలు పెద్దఎత్తున తరలిరాగా శంకుస్థాపన కార్యక్రమాన్ని అట్టహాస, ఆర్బాటంగా చేసారు. దీంతో వందేళ్ళనాటి సమస్య ఇక తీరబోతోంది. అదేవిదంగా రాష్ట్రానికే ఒక మోడల్‌గా డోన్‌లోని మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని డోన్‌లో రూ.5కోట్ల వెచ్చించి మంత్రి బుగ్గన నిర్మించారని రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ కొనియాడారు. బుగ్గనలాంటి ప్రజల మనిషి తన రాజకీయ జీవితంలో ఎక్కడా చూపడలేదని అన్నారు. పిఏసి ఛైర్మన్‌గా బుగ్గన ఉన్న సమయంలోనే ప్రతిపక్షంలోనే ఆయన మేదావితనాన్ని దగ్గరినుంచి చూసిన వ్యక్తిని తానని ఆదిమూలపు బహిరంగంగా చెప్పారు. రాష్ట్రంమొత్తం డోన్‌లో జరుగుతున్న అభివృద్ధివైపు చూస్తుందని ముఖ్యమంత్రికి సైతం తలలో నాలుకలా బుగ్గన వ్యవహరిస్తున్నారని మంత్రి సురేష్ అన్నారు. మున్సిపల్ భవన ప్రారంబోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆదిమూలపు హాజరై బహిరంగసభలో మాట్లాడారు. డోన్ ప్రజలు వేసిన ఒకే ఒక్క ఓటే నియోజకవర్గంలో రూ.2300కోట్ల విలువచేసే అభివృద్ధి పనులకు నాంది పలికిందని బుగ్గన గుర్తుచేసారు.

## కలెక్టరు అదేశాలు అమలు...

-వక్ఫ్‌బోర్డు స్థలాల్లో నిర్మించిన కట్టడాలు వరుసగా కూల్చివేతలు...



**నంద్యాల విద్య, జూలై, 1, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో అక్రమార్కులు అక్రమ కట్టడాలను వక్ఫ్‌బోర్డు అస్తులను అప్పనంగా దోచుకుంటున్న వైనంపై మీడియాలో కథలు పుంకాలు పుంకాలుగా రావడంతో అధికారులను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వక్ ్ఫబోర్డు అస్తుల్లో ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేయాలన్న అదేశాలతో శనివారం నాడు అక్రమంగా నిర్మించిన షేర్ ఈ పంజాబ్ డాబాను అధికారులు కూల్చివేశారు. నంద్యాల కౌన్సిల్ సమావేశంలోను పార్టీలకతీతంగా అక్రమ కట్టాడాన్ని కూల్చాలని తీర్మాణం చేశారు. రాత్రికి రాత్రి స్లాబ్ వేసిన అక్రమ కట్టడాన్ని కూడ శుక్రవారంమే కూల్చివేశారు. నూనెపల్లె జామియా మసీదుకు చెందిన దాదాపుగా 75 ఎకరాల వక్ ్ఫబోర్డు స్థలాలు చాల సంవత ్సరాలుగా అన్యాక్రాంతం అవుతూ అక్రమణలకు గురవుతున్నాయి. ఈఅక్రమ కట్టడాలను ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకుల ఒత్తిడికి గురిచేయడం జరుగుతుంది. నంద్యాల్లో ముస్లీం మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో ఉన్నారు. వారు వక్ ్ఫబోర్డు స్థలాలు పరిరక్షించుకోవాలన్న బాధ్యతతో ఉన్నప్పటికి రాజకీయ నాయకులు పడనీయడం లేదన్న అరోపణలు వినిపిస్తున్నాయి. ఈనేపథ ంలో సర్వేనం.231, 47, 52 అక్రమకట్టడాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వక్ ్ఫబోర్డు సర్వే కమిషనరు షేక్ సహిన్ బేగంతో పాటు జిల్లా అధికారులు శనివారం నాడు సంఘటన స్థలాన్ని సందర్శించారు. అక్రమంగా నిర్మించిన పంజాబ్ షేర్ ఈ డాబాను జేసిబితో కూలగొట్టారు. దీంతో కొంతవరకు అక్రమ నిర్మాణాలు అగడాలు అగిపోతాయని అధికారులు భావిస్తున్నారు.

## నేడే ఎంఇఓ-I కౌన్సిలింగ్

- జిల్లాలో 26 ఎంఇఓ పోస్టులు ఖాళీలు

**నంద్యాల విద్య, జూలై, 1, ప్రభాతవార్త:** విద్యాశాఖ ప్రక్షాళనకు నూతన విద్యావిధానం అమలులో భాగంగా ప్రభుత్వం ప్రతే ్యక చర్యలు చేపట్టి ఖాళీగా ఉన్న ఎంఇఓ-1 పోస్టులను భర్తీచేసి విద్యాప్రమాణాలు పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాయలసీమలోని నాల్గవ జోన్‌లో ఖాళీగా ఉన్న ఎంఇఓ పోస్టులను భర్తీ చేసేందుకు నేడు కడప ఆర్జెడి ఎం వెంకటకృష్ణారెడ్డి అధ్వర్యంలో నిర్వహించనున్నారు. కర్నూలు, కడప అనంతపురం, చిత్తూరు, ఉమ్మడి జిల్లాలో 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈపోస్టులకు ప్రభుత్వం మేనేజ్‌మెంటులో పనిచేసే గ్రేడ్-2 హెచ్‌ఎంలు, ట్రాన్స్ ఫర్ పదోన్నతులపై అవకాశం కల్పించనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రుద్రవరం, శ్రీశైలం, ఉయ్యాలవాడ, తుగ్గలి, శిరివెళ్ళ, సంజామల, పెద్దకడబూరు, ప్యాపిలి, పత్తికొండ, కర్నూలు అర్బన్, రూరల్, కృష్ణగిరి, కౌతాలం, కోసగి, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, కోడుమూరు, జూపాడుబంగ్లా హోలగుంద, గోనెగండ్ల, గడివేముల, చిప్పగిరి, బండిఆత్మకూరు అస్పరి మండలాల్లో ఖాళీగా ఉన్నాయి. ఈ మండలాలకు అర్హులైన గ్రేడ్-2 ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులు అర్హులు. ఈ అవకాశాన్ని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని నేడు జరిగే కౌన్సిలింగ్ 1ఇస్ట్2 రేషియో ప్రకారం పిలుస్తారని తెలిపారు.

## 1381 మంది రైతులకు పంట నష్టం
## పరిహారం మంజూరు

**నందికొట్కూరు,జూలై 1,ప్రభాతవార్త:** 2022 సంవత్సరానికి సంభంధించి ఖరీప్ సీజన్‌లో నష్టపోయిన రైతాంగానికి క్రాప్ ఇన్సూరెన్స్ ఈల్డ్ బేసిడ్ కింద మంజూరు అయినట్లుగా మండల వ ్యవసాయశాఖ అధికారి షేక్‌శావలి ఓ ప్రకటనలో తెలిపారు. 1381 మంది రైతులకు సంభంధించి రూ.1,27,67,098లు మంజూరు అయిందని రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవుతందని ఏఓ తెలిపారు.

## సుంకేసుల గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ సృజన

**కర్నూలు రూరల్,జూలై 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సుంకేసుల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సృజన శనివారం సందర్శించారు. సుంకేసుల గ్రామంలో డిఆర్‌డిఏ మరియు మత్స్య శాఖ సంయుక్తంగా సబ్సీడీతో ఏర్పాటు చేసిన ఫిష్ కియోస్కో యూనిట్‌ను కలెక్టర్ సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిఆర్‌డిఏ మరియు మత ్స్యశాఖ సబ్సీడీతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ని ప్రారంభించడం ఎంతో మేలని ఆమె అన్నారు. నాణ్యమైన చేపలను ఈ యూనిట్ నుండే తీసుకుని సుంకేసుల డ్యాం పర్యటనకు వచ్చే పర్యాయ పర్యాయటికులకు పర్యాటకులకు మంచి శుభ్రతతో కూడిన ఆహారం ఇక్కడ లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్ ్ఫ సిఈఓ ఎండి ఇంతియాజ్,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి,కర్నూలు మండల ఎంపిపి పి వెంకటేశ్వరమ్మలు పాల్గొన్నారు.




## ఆదర్శమూర్తులు ఆదిమూలపు శామ్యూల్ జార్జ్, థెరిసమ్మ

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కొనియాడారు.




**కర్నూలు విద్య, జూలై, 1, ప్రభాతవార్త:** జార్జ్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా.ఆదిమూలపు శామ్యూల్ జార్జ్ థెరిసమ ్మ దంపతులు అందరికి ఆదర్శమని రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కొనియాడారు. చెరిపూరి థెరిసమ్మ 87వ జయంతి వేడుకలు పురస్కరిం చుకొని కర్నూలు నగరంలోని మైపర్ కళాశాల అవరణలో శామ్యూల్ జార్జ్ థెరిసమ్మల విగ్రహాలను శనివారం మంత్రులు రాజేంద్రనా ధ్‌రెడ్డి, ఆదిమూలపు సరేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టరు వైసీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలపు సతీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలోమంత్రులు మాట్లాడుతూ మన చుట్టు ఎనో ్న రకాల సౌకర్యాలు ఉన్నా వాటివైపు కనీసం కన్నెత్తికూడ చూడకుండా ఎన్నో రకాల కార్యాలను అలుపేరగకుండా అలవోకగా చేస్తు సంతోషాన్ని సంబరపడకుండా బాధ కలిగినప్పుడు కుంగిపోకుండ అందరికి సంతోషాన్నిపంచుతూ సహాయం చేస్తు ఓ సగటు మనిషిలా జీవిస్తున్నవారిని స్థితప్రజ్ఞులు అన్నారు. ఆలాంటి కోవకు చెందిన మానవతా మూర్తులు ఆదిమూల శామ్యూల్ జార్జ్ థెరిసమ్మలు అని కొనియాడారు. వారి అలోచనలు, ఆచరణ విధానం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకు కృషి పట్టుదల పారదర్శక జీవన విధానం అతిద్రమైన సంకల్పం బలం ఉండాలన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారిని కారణ జన్ములు అంటారు. ఇటువంటి కోవకు చెందిన వారే ఈ ఆదర్శమూర్తులు అన్నారు. జార్జ్‌గ్రూప్ విద్యాసంస ్థలు ఏర్పాటు చేసి ఎందరికో విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తులు అన్నారు. సంపాదన కంటే చదువు గొప్పదని గుర్తించి బడుగు బలహీన వర్గాలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది రాయలసీమలోనే బిఇడి కళాశాలతో మొదటి అడుగు వేసి దక్షిణాది రాష్ట్రాల్లో విద్యాప్తికి దోహదపడ్డారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తోగూరు అర్థర్,హుడా చైర్మన్ కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి సుబ్బారెడ్డి, 17వ వార్డు కార్పొరేటర్ పద్మలత, పూర్వ విద్యార్థులు, మైపర్ ఉపాధ్యాయులు

## కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆధునీకరణ



**కర్నూలు, జూలై 1, ప్రభాతవార్త :** కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కార్యాలయ భవనాల ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ వెల్లడించారు..శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలను మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తో కలిసి పరిశీలించారు.. అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆధునీకరణ అంశంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కిటెక్ట్ వేణుగోపాల్ కలెక్టరేట్ ఆధునీకరణ ను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లోని ప్రభుత్వ కార్యాలయాల అవసరాల కనుగుణంగా కలెక్టరేట్ కాంప్లెక్స్ ను నిర్మించడం జరిగిందని, ప్రస్తుతం జిల్లా విభజన నేపథ్యంలో అవసరానికి అనుగుణంగా భవనాలను ఆధునీకరించే విధంగా డిజైన్ తయారు చేయాలని ఆర్కిటెక్ట్ కు సూచించారు.. కలెక్టరేట్ ముందు భాగాన్ని, సునయన ఆడిటోరియం ను అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు.. శిథిలమైన భవనాలను తొలగించి ఓపెన్ స్పేస్ ఉండేలా చూడాలన్నారు.. వాష్ రూమ్స్ బాగుండాలని సూచించారు.. మరమ్మతులు చేసిన తర్వాత ఆయా కార్యాలయ అధికారులు వారి కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందుకనుగుణంగా ప్రత్యేకమైన ఎస్ఓపీ అమలు చేయాలని కలెక్టర్‌కు సూచించారు.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి చొరవతో కలెక్టరేట్ భవనాల ఆధునీకరణ చేసే అవకాశం లభించిందని, అందుకు మంత్రి కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.. మంత్రి సూచనలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్ ను మరి కొంత మార్పులతో రూపొందిస్తామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, కలెక్టరేట్ కాంప్లెక్స్ లో ఉన్న కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

కార్యాలయ భవనాలను పరిశీలించిన మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్



## ప్రతి అర్హుడికి సంక్షేమ పథకం..ఇదే జగనన్న సురక్ష లక్ష్యం

:- పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ


2లో

**తుగ్గలి,జూలై 1,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు రక్షగా మారిందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో సచివాలయం వద్ద తహశీల్దార్ రవి నేతృత్వంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పాల్గొని ఆ గ్రామ సచివాలయ కన్వినర్లు అమర్‌నాథ్‌రెడ్డి, హనుమంతురెడ్డిలతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకానికి అర్హులైయుండి లబ్ది చేకూరని వారి కోసం రాష్ట్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైఉండి ఏ ఒక్కరు పలానా సేవలు..పలానా లబ్ది కానీ అందలేదని ప్రజలు చెప్పే అవకాశం లేకుండ గ్రామాల్లో వాలంటరీల ద్వారా జల్లెడ పట్టి మరీ అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలే కాదు వారికి కావాల్సిన డాక్యుమెంట్లను కూడా ఈ కార్యక్రమం ద్వారా మండలంలో రెండు టీంలుగా ఏర్పడి మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఒక్కొక్క రోజు ఒక్కొక్క సచివాలయాల వద్ద రెండు టీంలలోని అధికారులు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి 11రకాల సేవల్ని ఎలాంటి సర్వీసు చార్జీ లేకుండ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రభుత్వ అధికారుల చుట్టూ జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగిలంచాలు ఇచ్చుకుంటేనే వారి పనులు జరిగేవన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో

## తెలుగుదేశం పార్టీకి బిసిలు వెన్నముక

-ఎన్నికల్లో టిడిపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి
-పోల్యూట్‌బ్యూరో సభ్యుడు ఎన్‌ఎండి ఫరూక్

**నంద్యాల, జూలై, 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ పార్టీ గత నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిన అన్యాయం, దుర్మార్గ చర ్యలతో అట్టడుగుస్థాయికి పడిపోయిందని వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపునకు కార్యకర్తలందరు కలిసి కట్టుగా పోరాడి గెలుపు సాధించాలని టిడిపి పోలూ ్యట్‌బ్యూరో సభ్యులు ఎన్‌ఎండి ఫరూక్ పేరొ ్కన్నారు. శనివారం నంద్యాల పార్లమెంటు అధ్యక్షులుగా మల్లెల రాజశేఖర్‌ను, కర్నూలుకు బిటి నాయుడును బిసి సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నియమించారని గుర్తుచేశారు. టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు, టిడిపి నాయకుడు తాటికొండ బుగ్గరాముడు, నందా ్యల పట్టణ టిడిపి అధ్యక్షులు మణియార్ ఖలీల్‌లు మల్లెల రాజశేఖర్‌ను కలిసి అభినందించారు. ఈసందర ్భంగా ఆమె మాటా ్లడుతూ వచ్చే ఎన్నికల్లో కలిసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు, ఆర్టీసి చార్జీలు, గ్యాస్‌చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదప్రజల పాలిట శాపంగా మారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని ఇంటికి పంపుదామని ఎదురు చుస్తున్నారు. సమావేశంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# 'డోన్'లో ఒక్క 'ఓటువిలువ' 'రూ.2300 కోట్లు'

(మొదటి పేజీ తరువాయి)

**రియల్ వ్యాపారం కోసమే నాటి టిడిపి పాలనా కుట్ర:** టిడిపి హయాంలో మున్సిపల్ భవనాన్ని 3కి.మీ.దూరంలో నిర్మించాలని అందుకు సంబందించి ప్రతిపాదనలు, తీర్మాణాలుకూడా పూర్తిచేసారని మంత్రి బుగ్గన చెప్పారు. మొదట తాను ఆశ్చర్యపోయానని ఆఫీస్‌ను నిర్మించాలన్న ఎంత మంచి ఉద్దేశ్యం టిడిపి నేతలకు ఉందాయని అనుకున్నానని అయితే తనకు ప్రజలనుంచే తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమాచారం వచ్చిందని అక్కడవున్న వారి రియల్‌ఎస్టేట్ వ్యాపారం, సొంతప్లాట్లకు రేట్లు వచ్చే ఉద్దేశ్యంతో ఆఫీస్‌ను, రిజిస్ట్రార్ ఆఫీస్‌ను నిర్మించే యోజచన చేసినట్లు డోన్ జనమే తనకు చెప్పారని అన్నారు. దీంతో దేశంనేతల కుట్రను అడ్డుకుని మున్సిపల్ భవనాన్ని వారి సొంత రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి ఉపయోగపడకుండా అడ్డుకున్నానన్నారు. అసలు డోన్ మున్సిపల్ పరిదిలోనే లేని స్థలంలో వారి సా ్వర్థంకోసం మున్సిపల్ ఆఫీస్‌ను డోన్‌కు 2నుంచి 5కి.మీ. దూరానాకి ఎలా తీసుకుపోవాలన్న దురుద్దేశ్యం వారికి కల్గిందో జనం దానివల్ల ఎంత ఇబ్బందిపడతారోకూడా తెలుసుకోకుండా కుట్ర పన్నారని ఆరోపించారు. ఆరోజే అనుకున్నానని మన ప్రభుత్వం వస్తే మున్సిపల్ భవనాన్ని ప్రజలకు అందుబాటులో నిర్మించాలని ఆలోచించానని అందుకు అనుగుణంగానే నేడు రూ.5కోట్లతో రాష్ట్రానికే ఆదర్శంగా మున్సిపల్ ఆఫీస్‌ను పట్టణ నడిబొడ్డున నిర్మించామన్నారు.

**స్వాతంత్ర్యకాలంనుంచే డోన్‌తో బుగ్గన కుటుంబ బందం:** 1912వ సంవత్సరంలో రావు బహుద్దూర్ శేషారెడ్డి తండ్రి హయాంలో బ్రిటీష్ కాలంలోనే డోన్‌లోని యూనియనల్ క్లబ్ ఏర్పాటైందని చెప్పారు. వందేళ్ళ తర్వాత మళ్ళీ అదే స్థలంలో బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియంను యువతకు, విద్యార్థులకు ఆదునిక వసతులతో ఏర్పాటుచేసామన్నారు. తమ కుటుంబం స్వాతంత్ర్యకాలంనుంచే డోన్ ప్రాంతంతోపాటు ఇక్కడి అభివృద్ధి పనులతో సంబందాన్ని కల్గివుందని ఆయన గుర్తుచేసారు. అదేవిదంగా రూ.60కోట్లతో కంబాలపాడు సర్కిల్‌లో బ్రిడ్జిని నిర్మించి ప్రమాదాలను నివారించామన్నారు. బేతంచెర్లనుంచి డోన్‌వరకు ఒకే నియోజకవర్గంలో మొదలై. అదే నియోజకవర్గంలో ముగిసే ఏకైక జాతీయ రహదారి డోన్ నియోజకవర్గంలోనే వుందని ఇది దేశంలోనే ఎక్కడా జరిగివుండదని ఆయన అభిప్రాయపడ్డారు.

**తరలివచ్చిన జనసందోహం...మంత్రులకు ఘనంగా ఊరేగింపు:** రైల్వే అండర్ బ్రిడ్జి శంకుస్థాపన, మున్సిపల్ ఆఫీస్ భవన ప్రారంభోత్సవాలకు హాజరైన మంత్రులు బుగ్గన, ఆదిమూలపు, ఎంపి పోచా, కలెక్టర్ మనజీర్ జిలానీలను వైకాపా శ్రేణులు ఘనంగా స్వాగతం



పలకడంతోపాటు తప్పెట్లతో, సన్నాయి మేళంతా పురవీదుల్లో ఊరేగించారు. రైల్వే గేట్లనుంచి పాతబస్టాండ్‌మీదుగా ఆర్ఎస్ రోడ్డులోని మున్సిపల్ భవన ప్రారంభం వరకు పాదయాత్ర చేస్తూనే ప్రజలకు అభివాదంచేస్తూ వారి సమస్యలను స్వీకరిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. పెద్దఎత్తున బాణసంచా పేల్చుతూ నేతలకు పార్టీ నేతలు అభివాదం పలికారు. మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు అద్యక్షతన జరిగిన ఆయా కార్యక్రమాలు, బహిరంగసభలో మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటిసి రాజ్‌కుమార్, ఈడిగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఇ కేశవయ్యగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ వి మల్లికార్జునరెడ్డిలు ప్రసంగించగా కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ ఛైర్మన్లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుస్సేన్, వైకాపా డోన్ మండల ఇన్‌చార్జి రామచంద్రుడు, పార్టీ నాయకులు ఆర్‌యి రాజవర్దన్, పోస్ట్ ప్రసాద్, పాతపేట హరిప్రకాష్, సీనియర్ న్యాయవాది ఎం నాగభూషనంరెడ్డి, మంత్రి బుగ్గన తనయుడు అర్జున్‌రెడ్డి, కమలాపురం సర్పంచ్ అర్జున్‌రెడ్డి, బొబ్బల శివరామిరెడ్డి, ఆయా మండలాల నాయకులు కొత్తకోట శ్రీనివాసులు, చంద్రన్న, దొరపల్లి చిరంజీవి, మల్లెంపల్లి సుదీర్, వెంకటనా యునిపల్లి రామక్రిష్ణ, రాజు, న్యాయవాదులు శీలం భాస్కర్‌నాయుడు, విశ్వనాథరెడ్డి, క్వాలిటీ అబ్దుల్లా, కరీముల్లా, కటార్‌కొండ ఆలా సాయికు మార్, కొండపేట మహేంద్రనాయుడు, డీలర్ క్రిష్ణ, ఇందిరానగర్ రంగస్వామి, కౌన్సిలర్లు ఇంతి యాజ్, విమల, నాగరాజు, వెంకటేశ్వరమ్మ, దారా హరినాథరెడ్డి, ఆర్ట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడికి సంక్షేమ పథకం..ఇదే జగనన్న సురక్ష లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)** పరిస్థితిని పూర్తిగా ముఖ్యమంత్రి మార్చేశారని, ఏమి కావాలన్నా వాలంటరీ వ్యవస్థ ద్వారా కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పాలన అందించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,అధికారులు సచివాలయ కన్వీనర్లు అమర్‌నాథ్‌రెడ్డి, హనుమంతురెడ్డిల చేతుల మీదుగా సర్టిఫికేట్లను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్,మండల కన్వీనర్ జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ హుస్సేన్,వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప,సర్పంచ్ మస్తాన్‌బి,ఎంపిటిసి ఆదిలక్ష్మి, పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,ఎర్రగుడి రామచంద్రారెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి,గుంత రఘు,రాంపురం గంగాధర్,మాజీ జడ్‌పిటిసి నారాయణ నాయక్,లాలూ నాయక్,పగిడిరాయి సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు,ఏఓ పవన్‌కుమార్,విఆర్‌ఓలు నాగేంద్ర,రంగప్ప, పంచాయతీ సెక్రటరీ గోపాల్‌తో పాటు పలువురు వైసిపి నాయకులు,అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ల దినోత్సవ వేడుకలు



**కౌతాళం, జూలై01, ప్రభాతవార్త ;** ప్రపంచ డ్టార్ల దినోత్సవ సందర్బంగా శనివారం మధ్యాహ్నం మండలకేంద్రమైన కౌతాళంలోని పీహెచ్‌సీలో డాక్టర్ పావనికి అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీహెచ్‌సీకి సంబంధించి మౌలిక సదుపాయాలు, రోగుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు అందిస్తున్న సేవలు అమోహమని, వారి సేవలను కొనియాడారు. మండల ప్రజాపరిషత్ గౌరవాధ్యక్షులు ఎస్.కె.అమరేష్, వైస్ ఎంపీపీ ఎం.రామలింగయ్యస్వామి, ఎంపీడీఓ సుబ్బరాజు, మండల సభ్యులు బావిగడ్డ మాబుసాహెబ్, ఎంపీటీసీ సభ్యులు కత్తిమూకన్న, సర్పంచ్ ఎస్.పల్‌దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే వైద్యుల ధ్యేయం

**నంద్యాల హాస్పటల్, జూలై, 1, ప్రభాతవార్తః** సమాజంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వైద్యులు నిరంతరం పనిచేస్తున్నారని ప్రజలకు వైద్యులకు మధ్యదూరం పెరగరాదని ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల తిరుమల పునీత్ అసుపత్రి నిర్వాహకులు డా.అనిల్‌కుమార్, డా.హరిత నిర్వణలో డా.సత్యనారాయణ జ్ఞాపకార్థం ఉచిత చెవి, ముక్కు, గొంతు ధర్మవ్యాదుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా.జప్రుల్లా అధ్యక్షత రోటరీ మాజీ గవర్నర్ కల్లూరు రామలింగారెడ్డి, డా.ఫణిధర్, డా.రవీంద్రనాథ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి పేద ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పం కలగడం విశేషమన్నారు. తండ్రి డా.సత్య నారాయణ జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఉచిత వైద్యశిబిరం నిర్వహించి వందల మందికి డా.అనిల్‌కుమార్, డా.హరితలు సుమారుగా 300 మందికి ఉచితంగా రోగులను చూసి వైద్యం చేసి అవసరమైన పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణి చేశారు. సమావేశంలో డాక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, డా.చంద్రశేఖర్, డా.ఫనిల్, శాంతిరాం వైద్యకళాశాల సూపరింటెండెంట్ డా.మధుసూధన్‌రెడ్డి, డా. సహదేవుడు, డా.వసుధ, డా.సౌజన్య, డా.నర్మద, డా.నాగమణి, డా.మాధవితోపాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు. ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం మూలంగా ప్రజలకు, వైద్యులకు అవినాభవ సంబంధాలు ఏర్పడి రోగుల కష్టా సుఖాలు కూడ వైద్యులకు తెలిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

**చాగలమర్రి,జూలై1,ప్రభాతవార్త:** ఉద్యోగంలో చేరి విధులు నిర్వహించే ప్రతిఒక్క ఉద్యోగికి పదవీ విరమణ సహజమని విద్యుత్ ఏడీఈ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.చాగలమ ర్రిలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మెన్‌గా విధులు నిర్వహించి జూన్ 30న పదవీ విరమణ పొందిన రమణారెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని కారా ్యలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఏడీఈ మాట్లాడుతూ రమణారెడ్డి సేవలు చిరస్మరణీయమని ప్రజలకు మంచి సేవలు చేసి మంచి గుర్తింపు పొందారన్నారు.ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజలకు మంచి సేవ చేసి రమణారెడ్డికి ఆదర్శంగా నిలవాలన్నారు.అనంతరం రమణారెడ్డికి ఏఈడీ సుబ్రహ్మణ్యం,ఏఈలు షాజహాన్,గుర్రప్ప,రాఘవేంద్రారెడ్డి, విద్యుత్ సిబ్బంది పదవీ విరమణచేసిన రమణారెడ్డి దంపతులను శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## గంగాధరయ్య శాస్త్రి మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్,జూలై1,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పసుపల గ్రామానికి చెందిన గంగాధరయ్య శాస్త్రి(గుండం మల్లికార్జునస్వామి దేవస్థాన అర్చకులు)(64) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్ బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆ గ్రామానికి చేరుకుని గంగాధరయ్య భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఉలిగయ్య జన్మదినం సందర్భంగా రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు



**కౌతాళం, జూలై01, ప్రభాతవార్త ;** తుంగభద్ర నది ఒడ్డున వెలిసిన శ్రీశ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య జన్మదినం సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉలిగయ్య నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆ దేవుని ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఉలిగయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, భార్య చాముండేశ్వరి, చూడి సతీష్‌నాయుడు, భావ, జైస్కందనాయుడు, సురేష్‌నాయుడు, దివ్యభారతి, విరాట్, అర్జున్, సహస్ర, ఆద్య, చూడి నరేష్‌నాయుడు పేర్ల మీద కూడా అర్చనలు, రుద్రాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమంత, యల్లప్ప, కారిణణ ఈరన్న, మేఘనాథ్, వెంకటేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజల వద్దకే ధృవీకరణ పత్రాలు

**– మద్దూరులో ధృవీకరణ పత్రాలు అందచేసిన ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్**

**పాములపాడురూరల్,జూలై1,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి మండల కార్యాలయాల్లో అందించే ధృవీకరణ పత్రాలను గ్రామాలకు మండల అధికార బృందం వచ్చి అందిచడమే జగనన్న సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్ అన్నారు.మండల పరిధిలోని గ్రామంలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్, ఆత్మకూరు ఆర్డీవో దాసు,జగనన్న సురక్షా ప్రత్యేకాధికారి రఘురాం ,ఎంపిపి తొగూరు సరోజిని వర్జీనీయ శనివారం లాంఛనంగా ప్రారంభించారు.అరు ్హలైన లబ్ధిదారులకు ఎంఎల్‌ఏ ధృవీకరణ పత్రాలు అందచేశారు.ఎంఎల్‌ఏ మాట్లాడుతూ గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలన వికేంద్రికరణ చేపట్టి వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో పరిపాలన అస్థవ్యస్థంగ ఉండేదని వైయస్‌ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో తహసిల్దార్ రత్నారాధిక,ఎంపిడివో గోపికృష్ణ,రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య,ఏపి టూరిజం డైరక్టర్ ముడియాల లక్ష్మి శ్రీనివాసరెడ్డి,సర్పంచులు మౌలాలి,మాణిక్యమ్మ,కో–ఆప్టెడ్ మెంబరు ముర్తుజావలి,వైకాపా నాయకులు చౌడయ్య,ముడియాల రమణారెడ్డి,రాజన్న,శివలింగం,నెమలి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉండాలి

**ఆదోనిలీగల్, జూలై01, ప్రభాతవార్త ;** ఎన్‌సీసీ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉండాలని మున్సిపల్ హైస్కూల్ ఎన్‌సీసీ అధికారి రవికుమార్ అన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు అనంతరంపురం బ్రాహ్మణపల్లెలో జరిగే పది రోజులపాటు ఎన్‌సీసీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శిక్షణకు ఎంపికైన ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించారు. శిక్షణ అనంతరం అక్కడి ఎన్‌సీసీ ఉన్నతాధికారులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పది రోజులపాటు జరిగే ఈ శిక్షణ తరగతులకు ఎన్‌ఎంహెచ్ విద్యార్థులు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. ఎన్‌ఎంహెచ్ ఎన్‌సీసీ అధికారి అనిల్‌కుమార్ నేపథ్యంలో సోమవారం 3న ఆదోని కొత్త బస్టాండు నుంచి విద్యార్థులు బయలుదేరాలని సూచించారు.

## అవోపా ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు

**ఆదోనిటౌన్, జూలై01, ప్రభాతవార్త ;** ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) మరియు మహిళా విభాగ్ వారిచే వాసవీ కళ్యాణ్ మండపంలో శనివారం డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా డాక్టర్లు సతీష్, రంజిత్‌కుమార్, విజయవర్ధన్, సోమిశెట్టి కౌశిక్, వినీత, గోపీనాథ్‌లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి డాక్టర్ల సేవలు ప్రశంసనీయమని అధ్యక్షులు శ్రీనాథ్‌గుప్తా కొనియాడారు. ఎన్నో వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయడం డాక్టర్ల చలువేనని కార్యదర్శి మిరియాల శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వంకదారి శ్రీనాథ్‌గుప్తా, మిరియాల శ్రీధర్, ఉపాధ్యక్షులు రంగనాయకులు, ప్రతాప్, ఈరన్నశెట్టి, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు బూదూరు షోన్, వంకదారు మమత, ప్రతాప్, హిమబిందు పాల్గొన్నారు.

## ప్రజలు నేరాల జోలికి వెళ్ళవద్దు

**కల్లుదేవకుంట(మంత్రాలయం),జూలై 1,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు నేరాల జోలికి వెళ్ళవద్దని మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు అన్నారు.శనివారం మండల పరిధిలోని కల్లుదేవకు ంట గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలోని మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలన్నారు.దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటిం చాలన్నారు.కాబట్టి గ్రామాల్లోని ప్రజలు నేరాల జోలికి వెళ్ళకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

## రైతులకు ఉచితంగా కంది విత్తనాలు పంపిణి

**కొత్తపల్లి,జూలై 1,ప్రభాతవార్త:** మండలంలోని కొక్కెరెంచ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం యాగంటి కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రోగ్రాం కో–ఆర్డీనేటర్ డా.ధనలక్ష్మి రైతులకు ఉచితంగా టి.ఆర్.జి.59 రకం కంది విత్తనాలు పంపిణి చేశారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతు అపరాలు సామూహిక ప్రదర్శన క్షేత్రాలలో భగంగ 15 మంది రైతులకు ఒక్కోక్క రైతుకు 8 కిలోలు చొప్పున కంది విత్తనాలు రైతులకు అందజేశారు. రైతులు పంటసాగు చేసి పంట నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సలలహాలు, సూచనలు పాటించి పంటలు సాగుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.సుధాకర్, డా.బాలరాజు, డా.రవిగౌడ్, హార్టికల్చర్ సహాయకులు అశోక్‌కుమార్ రైతులు పాల్గొన్నారు.

## గుడిసె కృష్ణమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తెదేపా అభిమానులు

**ఆదోని,జూలై 1,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ జన్మదిన వేడుకలు శనివారం ఆదోని నియోజకవర్గ తెదేపా నాయకులు,కార్యకర్తల మద్య ఘనంగా జరుపుకున్నారు. తెదేపా నాయకులు,కార్యకర్తలు గుడిసె కృష్ణమ్మను సన్మానించి రాబోయే రోజుల్లో తెదేపా పార్టీలో ఉన్నత పదవులు పొందాలని కోరుకున్నారు. జన్మదిన వేడుకలకు తెదేపా సీనియర్ నాయకులు మదిరె భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,బసాపురం రామస్వామి,మైనార్టీ నాయకులు సొధీ రవూఫ్,సాంబగల్ ఫక్రుద్దీన్,ఉమ్మి సలీంలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ వాల్మీకి సంఘం ముఖ్య నాయకులు మరియు వివిధ రజక రాజకీయ పార్టీల నాయకులు,బిసి కులసంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కృష్ణమ్మ జన్మదినం సందర్భంగా 200మొక్కలను టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపిపి మురళీ,రామచంద్రప్పల ఆధ్వర్యంలో నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నారాయణపురం షేక్షావలి,వాల్మీకి రాముడు,రాము,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున,సాదిక్‌వలి,రామకృష్ణ,హుస్సేన్,బద్రిస్వామి,శ్రీనివాసులు,హుస్సేన్ భాషా,రాము ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తగా పిఎస్ఎల్ కృష్ణ

**పత్తికొండ,జూలై 1,ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలోని కొత్తపేటలో శ్రీ వాల్మీకి రామాలయం ఆలయ ధర్మకర్తగా పట్టణానికి చెందిన పిఎస్ఎల్ కృష్ణను శనివారం ఎన్నుకున్నారు. ఉప ధర్మకర్తలుగా ఆస్పరి రామచంద్ర,ముద్దన్న,పాలక సభ్యులుగా రామకృష్ణ, కసిగా రాజు,రంగన్న,చిన్నా,నాగేష్ మరికొంతమందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి సోమశేఖర్,విఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆస్పరి నరేంద్ర,ఎద్దులదొడ్డి జయరాముడు,డొక నాయుడు,మాజీ ధర్మకర్త శివశంకర్ నాయుడు,అటకెలగుండు రంగన్న,శంకర్,బిటి గోవిందు,శీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాలన్ని ఏపి వైపు చూస్తున్నాయి -ఎమ్మెల్యే

**నందికొట్కూరు,జూలై 1,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు వాటిని ప్రజలకు చేర్చే విధానలపై ఇతర రాష్ట్రాలన్ని ఏపి వైపు చూస్తున్నాయని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు, పట్టణంలోని రెండవ వార్డులో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 సేవలు ప్రజల ముంగిటనే వాలెంటీర్లు సేకరించిన సమస్యలను అర్హత కలిగిన వాటిని గుర్తించి తక్షణమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిరంతరం చేస్తున్న సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులే మీ ముంగిటకు వచ్చారని, అర్హత కలిగిన అన్ని తక్షణమే పరిష్కరించబడుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేసిన ఘనత సి.ఎం.కే దక్కుతుందన్నారు. అనంతరం ఆయన అర్హులైన వారికి సర్టిఫికెట్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, ఎం.పి.డి.ఓ. శోభారాణి, సింగిల్ విండో ఛైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి రూ.3.50 కోట్లు పంటల బీమా మంజూరు

**మంత్రాలయం,జూలై 1,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలానికి ప్రభుత్వం రూ.3,50,56,841 పంటల బీమా నగదు మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ శనివారం విలేకరులకు తెలిపారు.సుమారు 9295 మంది రైతులకు ఈ నగదును ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు.గతఖరీఫ్ సీజన్‌లో పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వమే పంటల బీమా నమోదు చేయించి రైతులను ఆదుకునే నిమిత్తం పంటల బీమానుమంజూరు చేసినట్లు ఏఓ తెలిపారు.త్వరలోనే ఈ నగదు రైతుల ఖాతాల్లో జమ అవుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా పత్తి,మిరప.ఉల్లి,వేరుశనగ పంటలకు ఈ పంటల బీమా నగదును ప్రభుత్వం అందిస్తున్నట్లు వెల్లడించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆదోనిటౌన్, జూలై01, ప్రభాతవార్త ;** డాక్టర్స్ డే సందర్భంగా శనివారం వర్షాకాలంలో వచ్చే జబ్బులు, వాటి నివారణ గురించి ప్రజలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లైన్స్ క్లబ్ సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు గోపీనాథ్, దేశాయి, కృష్ణమూర్తి, సూరదాసు, కిరణ్‌కుమార్, శవరామ్, హరీష్, అనూష, మాయ తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో కలుషిత నీరు ఆహారం వల్ల వచ్చే జబ్బులు కలరా, విరోచనాలు, పచ్చకామెర్లు, టైఫాయిడ్, వంటివి రాకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారం, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. అలాగే దోమకాటు వల్ల మలేరియా, చికున్‌గున్యా, డెంగ్యూ తదితర జబ్బులు వస్తాయని, దోమకాటుకు గురికాకుండా రాత్రివేళల్లో దోమతెరలను వాడాలని సూచించారు.

## మధ్యాహ్నభోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలి

**వెల్దుర్తి,జులై1,ప్రభాతవార్త :** మధ్యాహ్నభోజనంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని ఎంఇఓ ఇందిర అన్నారు.మండలంలోని యల్.కొట్టాల,బింగిదొడ్డి గ్రామాల్లోని ఎంపిపిఎస్ పాఠశాలలను శనివారం ఆమె ఆకస్మికతనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.మధ్యాహ్నభోజనాన్ని ఆమె రుచి చూశారు.అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.అదేవిధంగా వెల్దుర్తిలో హెచ్ఎంలతో ఆమె సమావేశం అయ్యారు.జగనన్న విద్యాకానుక కిట్ల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందించే వాటిని ప్రతి విద్యార్థికి అందేలా చూడాలన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నందవరం, జూలై, 1, ప్రభాతవార్తః** గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ యొక్క ధ్యేయమని ముగతి గ్రామ సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి అన్నారు. ముండల పరిధిలోని ముగతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన శనివారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అంటే మాటలు చెప్పి కాలం గడిపే ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వమని వారు తెలిపారు. గ్రామంలో శ్రీ సాధుగుడి దగ్గర నుంచి కలగోట్ల రస్తా సక్రమంగా లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైసీపీ నేత ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డిల సహకారంతో రోడ్డు వేయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, రాఘవరెడ్డి, తారకరాముడు, ఎరుకల రెడ్డి, వారి ఉరుకుంద, వెంకటేష్, వార్డు మెంబరు జయరాముడు, సురేష్, వీరారెడ్డి, అల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## జనగన్న సురక్ష కార్యక్రమంను అందరు సద్వినియోగము చేసుకోవాలి

**భీమునిపాడు(కోవెలకుంట్ల)జులై 1,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలసౌకర్యము కోసం ఏర్పాటు చేసిన జనగన్న సురక్ష కార్యక్రమమును అందరు సద్వినియోగము చేసుకోవాలని యంపిడిఓ రాదిక చెప్పారు.జగనన్న సురక్షలో బాగంగా శనివారము మండల పరిదిలోని భీమునిపాడు గ్రామంలో కార్యక్రమము నిర్వహించారు.ఇందులోవైసిపి మండల పార్టి అద్యక్షులు భీమిరెడ్డిప్రతాపరెడ్డి కంపమల్ల సర్పంచు లోకేష్‌రెడ్డి, లాయరు మదుసూదనరెడ్డి,వైసిపి నాయకులు వీరారెడ్డి, తహశీలుదారు పుష్పకుమారి డిప్యుటి తహశీలుదారు చంద్రశేఖరు, ఉపాది టెక్నికల్ అదికారి జయబారత్‌రెడ్డి, పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌కం, క్యాస్టు కోసం 470దరఖాస్తులు, అర్ఓఅర్ కోసం 8, తదితర దరఖాస్తులు అందాయని యంపిడిఓ రాదిక చెప్పారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం

**గడివేముల, జూలై01, ప్రభాతవార్త ;** అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నన పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపటట్టిందని జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ అన్నారు. ఈ మేరకు శనివారం గడివేములలోని సచివాలయం–01 ఆవరణలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప ఆధ్వర్యంలో జెడ్పీటీసీ, ఎంపీపీ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అధీఆరులు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేశారు. అందులో కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, కుటుంబ సభ్యుల, లావాదేవీల సర్టిఫికెట్లు, సవరణలు, మ్యూటేషన్, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం, కొత్త ఆధార్‌కార్డు చేయించుట, 5–17 సంవత్సరాల వారికి డెమోగ్రఫీ అప్‌డేట్ చేయుట, కౌలు రైతు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు నుంచి కుటుంబ సభ్యులను వేరు చేయుట, హౌస్ హోల్డ్ నుంచి కుటుంబ సభ్యులు వేరు చేయుట లాంటివి ఉచితంగా చేయడం జరిగిందని మండలస్థాయి అధికారులు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గడివేముల సచివాలయం–01 పరిధిలోని దాదాపు 200 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు ఉచితంగా జారీ చేసినట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీడీ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ కాలిక్‌బాషా, ఏబీఎన్ ఉస్మాన్, గ్రామ ఉప సర్పంచ్ బాలచెన్ని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

**కొత్తపల్లి,జూలై 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు వస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఎం.పి.డి.ఓ.మేరీ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిసిస్తున్నారని, ప్రజల కోసం నవతర్నాలు పథకాల ద్వారా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఇదే తరహాలో గ్రామాల్లోని ప్రజలు కుల, మరణ, జనన, ఆదాయ ధృవ పత్రల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా జగనన్న సురక్ష ద్వారా వాటిన సర్వీసు చార్జీలు లేకుండా ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు ఎవరు నష్టపోకూడదు అన్న సంకల్పంతో ప్రతి సచివాలయంలో గ్రామ వాలెంటీర్లచే వారి కుటంబాలలో ఎటువంటి సేవలు అవసరమో గుర్తించి వాటికి సంభంధించిన సర్టిఫికెట్లను ఇస్తారని, గ్రాఆమంలో 204 మందికి అవసరమైన సర్టిఫికెట్లను జారీ చేశామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రఘురాం, ఇన్‌చార్జ్ తహసిల్దార్ పెద్దన్న, ఏఓ మహేష్, ఏపిఓ రేష్మ, ఏఈలు రామచంద్రయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ సేవలు భేష్..!

**:– ముస్లిం మైనార్టీ నాయకుడు నథాడ్ ఇస్మాయిల్**

**ఆదోని రూరల్,జూలై 1,ప్రభాతవార్త :** పండుగల సమయంలో మున్సిపల్ కమీషనర్ సేవలు భేష్ అని ముస్లిం మైనార్టీ నాయకులు,జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ముస్లిం సోదరుల అతి పెద్ద పండుగ అయిన బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద చెత్తాచెదారం తీసి,డ్రైనేజీ కాలువల్లో పూడిక తీసి పరిశుభ్రంగా ఉంచారన్నారు. మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పట్టణాన్ని పరిశుభ్రం చేశారన్నారు. ముస్లిం వార్డుల్లో జరిగిన కుర్బాని తర్వాత గడ్డిని చెత్తని తీసి శుభ్రత పాటించారన్నారు. అలాగే నీటి కొరత లేకుండ చేశారన్నారు. ట్రాక్టర్ ద్వారా చెత్తను తొలగించడం జరిగిందన్నారు. బక్రీద్ పండుగ సమయంలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచిన మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి,సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డిని,భారత్ గ్యాస్ యజమాని మహేంద్రరెడ్డిలను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ కాశీం మసీదు ట్రస్టీ అన్వర్‌సాబ్ తదితరులున్నారు.

## అర్హూల తలుపు తట్టేందుకే..'జగనన్న సురక్ష'- ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా, జూలై 1 ప్రభాతవార్త :** నోరు తెరచి అడగలేని,అర్హత ఉండి పొరపాటున ఎక్కడైనా మిగిలిపోయిన అర్హూలను కూడా తలుపుతట్టి మరీ మంచి చేసే కార్యక్రమమే 'జగనన్న సురక్ష' అని నందికొట్కూరు ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్ అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం కింద లబ్దిదారులకు ధ ్రువీకరణ పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలకు,పేద లబ్ధిదారులకు ప్రభుత్వమే ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా, ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు ,గ ృహసారథులందరూ నేరుగా లబ్ధిదారుల దగ్గరకు వెళ్లడమే జగనన్న సురక్ష కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హూలకు సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు తెలిపారు. కుల,నివాస,ఆదాయ ధ ్రువీకరణ సర్టిఫికేట్లతోపాటు, జనన,మరణ ధ ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరెక్షన్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులో మొబైయిల్ నంబర్ అఫ్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ) కొత్త రేషన్ కార్డు లేదా రేషన్‌కార్డు విభజన,ప్రభుత్వ డేటాకు సంబందించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు జగనన్న సురక్షలో ఉచితంగా అంజేస్తారన్నారు. నాగేళ్ల క్రితం రాష్ట్రంలో పరిస్థితులను గమనిస్తే ఏ గ్రామంలో ఏ పనికావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చూట్టూ,జన్మభూమిల కమీటీల చూట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. అయితే ఈ నాగేళ్ల లో అలాంటి పరిస్థితులు లేకుండా పూర్తిగా మార్చడం జరిగిందన్నారు. రేషన్, ఇళ్ల పట్టాలు కావాలని, పెన్షన్లు కావాలని, ఇంతకు ముందు రోజుల్లో ఎదురు చూసే వారన్నారు. అయితే లబ్ధిదారుడు వాటి కోసం పడిగాపులు కాయకుండా అత్యంత పారదర్శకంగా, లంచాలకు తావు లేకుండా, వివక్షకు చోట్టు లేకుండా గ్రామ స్థాయిలోనే అన్ని అందుతున్నాయన్నారు. అనంతరం జగనన్న సురక్ష కింద లబ్ధిదారులకు సరిఫికెట్లును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ, సర్పంచ్ నాగిరెడ్డి,ఏపిఎం అంబమ్మ,ఏపిఓ గౌరీబాయి, ఎంపిపి సువర్ణమ్మ, డిప్యూటీ తహశీల్దార్ నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, పిఆర్ ఏఈ బషీర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్ర,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

**– సచివాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొలిమిగుండ్ల,జూలై1,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని నందిపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి,జిల్లాపరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు నిర్వహించారు.నందిపాడు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే,జిల్లా పరిషత్ ఛైర్మన్‌లకు గ్రామ సర్పంచ్ గురివిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు.అనంతరం రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల పనితీరు గ్రామ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకోవడమే కాకుండా అర్హులైన వారికి ఇంకా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిపొందనట్లయితే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిపొందాలని ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రసాదరెడ్డి,వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,జిల్లాపార్టీ ప్రచార అధ్యక్షులు పేరం సత్యనారాయణరెడ్డి,మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి,మండల గ్రామ సచివాలయ కన్వీనర్ మొలక రాజారెడ్డి ,మండల వాల్మీకి అధ్యక్షులు నరసింహుడు,వైఎస్సార్‌సీపీ నాయకులు ఇటిక్యాల శేఖర్‌రెడ్డి,తుమ్మలపెంట మల్లేశ్వరరెడ్డి,లాయర్ మహేశ్వరరెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి,కుమార్,ఈశ్వర్‌రెడ్డి,రామసుబ్బయ్య,నందిపాడు గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి సిహెచ్‌సిలో ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు

--డాక్టర్ బిధాన్ చంద్రాయ్ సేవలు చిరస్మరణీయం



**వెల్దుర్తి, జులై 1, ప్రభాతవార్త :** వెల్దుర్తి సిహెచ్‌సిలో శనివారం సూపరింటెండెంట్ డాక్టర్. బాలచంద్రారెడ్డి అధ్యక్షతన డోన్ సామాజిక కార్యకర్త మహేమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు నిర్వహించారు. డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి వారు వైద్యులు, వైద్యసిబ్బందితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రోగి ప్రాణాలు కాపాడే ఆపద్బాంధవుడు, నిస్వార్థంగా వైద్యసేవలు అందించే వైద్యులను సాక్షాత్ దైవస్వరూపంగా ప్రజలు కొలుస్తారన్నారు. వైద్యవృత్తికే వన్నెతెచ్చిన డాక్టర బిధాన్ చంద్రరాయ్ జయంతి రోజునే వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయం అని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హోమియో డాక్టర్. భారతీదేవి, డాక్టర్లు రాజేంద్రనాయక్, అలీసాహెబ్, లాలు ప్రసాద్‌యాదవ్, పిజి వైద్యులు వినయ్, నివేదిత, షర్మిల, ఫార్మసిస్టులు కృష్ణమూర్తి, స్వర్ణలత వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంలో బిసిలకే పెద్ద పీట



**నందవరం, జూలై, 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బిసిలకు పెద్దపీట వేస్తుందని మండల తెదేపా కన్వీనర్ చిన్నరాముడు తెలిపారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీల కోసం అవిర్భవించిన పార్టీ టిడిపి అన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలకు పార్టీ అధ్యక్షులుగా బిసి వర్గాలకు చెందిన బిటి నాయుడు, రాజశేఖర్‌గౌడ్‌లను నియమించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బడుగు, బలహీన మైనార్టీ వర్గాలు మద్దతుగా నిలవాలని కోరారు. జయనాగేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి అభివృద్ధి సంక్షేమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈకార్య క్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జీ మాచాపురం కాశీంవలి, పెద్దకొత్తిలి గజేంద్రరెడ్డి, నదికైరవాడి, వీరేష్ సంజీవపురం సోమన్న, యూత్ నాయకులు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మిడుతూరు, జూలై01, ప్రభాతవార్త ;** మండలంలోని కనుమూరు-మాస్‌పేట గ్రామాల మధ్య రహదారిలో మలుపు వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో విజయ్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. శనివారం తెల్లవారుజామున పరిటాల మండలం గణపురం గ్రామానికి చెందిన మృతునితో పాటు మరో ఇద్దరు యువకులు ఆటోలో ప్రయాణిస్తుండగా మలుపు వద్ద ఆటో అదుపు తప్పిన ప్రమాదంలో విజయ్ మృతిచెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి



**నంద్యాల క్రైం, జూలై, 1, ప్రభాతవార్త:** ఆరోగ్యమే మహాభాగ్యం అనే నేపధ్యంలో కుటుంబ, రాష్ట్రం, దేశం బాగుండాలంటే మహిళలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలని శిల్పా ఇన్ఫొటెక్ డైరెక్టరు నాగిని రెడ్డి సూచించారు. శనివారం నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. శశికళ అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శానిటరీ ప్యాడ్స్ పంపిణి చేశారు. మహిళలకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు సూచనలు, సలహాలను తెలిపారు. మహిళలు అన్నివిధాల రాణించాలంటే ప్రధానంగా ఆరోగ్యాన్ని పరిక్షించుకోవాలని తద్వారా కుటుంబం, రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి మహిళలను ప్రొత్సహించేందుకు అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తాను కుటుంబ పరంగా రాజకీయ పరంగా వ్యాపారరంగంలో అనేక బాధ్యతలు చేపడుతూ సమర్థవంతంగా నిర్వహిస్తున్నానని అందుకు ప్రధానంగా ఆరోగ్యసుత్రాలు పాటించడమే అని తెలిపారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇన్స్టాగ్రామ్ ఫాలో అయిన లావణ్య స్పూర్తినొంది శానిటరీ ప్యాడ్స్‌ను స్పాన్సర్ చేయడం జరిగిందని తెలిపారు. మహిళ అభ్యున్నతికి సాధికారతకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ శైలజారాణి, అధ్యాపక బృందం నాగినిరెడ్డిని ఘనంగా సన్మానించారు.

## జగనన్న సురక్ష ద్వారా తక్షణమే సమస్యల పరిష్కారం



**నందికొట్కూరు, జూలై 1, ప్రభాతవార్త:** ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా తక్షణమే సమస్యలు పరిష్కారించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని 1వ, (ఎబియం పాలెం), 2వ, (కురువపేట) సచివాలయాల వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు సంభందించిన 11 సేవలను సచివాలయ పరిధిలో ఉచిత సర్వీసుల ద్వారా అర్హతను బట్టి సర్టిఫికెట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారికి సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి. కిషోర్, మేనేజర్ మంజునాథ్‌గౌడ్, డిటి కిషోర్, ఆర్.ఐ.లు, మున్సిపల్, సచివాలయల సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మండలంలోని రైతులకు భీమా పరిహారం మంజూరు

:- ఏఓ సురేష్‌బాబు



**దేవనకొండ, జూలై 1, ప్రభాతవార్త :** దేవనకొండ మండలంలో ఖరీఫ్ 2022కు సంబంధించి రైతులకు వాతావరణ మరియు దిగుబడి ఆధారిత భీమా పరిహారం మంజూరు కావడం జరిగిందని వ్యవసాయాధికారి సురేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాతావరణ ఆధారిత భీమా కింద వేరుశనగ పంటకు 9898మంది రైతులకు రూ. 2,34,25,252లు మంజూరైందని, ఉల్లి పంటకు 3131మంది రైతులకు రూ. 4,71,41,292లు, జొన్న పంటకు ఇద్దరు రైతులకు గాను రూ. 7,003లు మంజూరు కావడం జరిగిందని త్వరలోనే రైతుల అకౌంట్‌లో జమ చేయబడునన్నారు. మండలంలో పత్తి పంట సాగు ఎక్కువగా ఉందని ఈ పంటకు ఇన్సూరెన్స్ మంజూరు కాలేదన్నారు. పత్తి పంటకు కూడా ఇన్సూరెన్స్ వర్తించేలా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఫైన మంజూరైన రైతుల వివరాలను మండలంలోని రైతుభరోసా కేంద్రాలలో జాబితాను ఉంచడం జరిగిందని ఎవరైనా రైతుల వివరాలు తప్పుగా ఉంటే రైతుభరోసా కేంద్రాలలో అర్జీ ఇవ్వవలసినదిగా ఏఓ సురేష్‌బాబు తెలిపారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఆస్పరి, జూలై 1, ప్రభాతవార్త :** అర్హులై నుండి ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ కుమారస్వామి, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్‌లు అన్నారు. శనివారం స్థానిక సచివాలయ కేంద్రం వద్ద సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, వర్గ పార్టీలకు అతీతంగా లంచాలకు, వివక్షతకు తావులేకుండ నూటికి నూరుశాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అర్హత ఉండి మిగిలిపోయిన వారికి పథకాల ద్వారా లబ్ది చేకూర్చేందుకు అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలన్నారు. ప్రత్యేక క్యాంపులో 11రకాల సర్టిఫికేట్లను ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకుండ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెడిసిసి డైరెక్టరు మూలింటి రాఘవేంద్ర, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వైకాపా మండల కన్వినర్ పెద్దయ్య, సొసైటి సిఈఓ అశోక్, వైకాపా నాయకులు ఎంపిటిసిలు, తిమ్మప్ప, ప్రకాష్, ఈఓఆర్‌డి నరసింహారెడ్డి, విఆర్‌ఓ హరికృష్ణ, నాయక్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆది పరాశక్తి స్వరూపిణి శ్రీ మహాయోగి మంగమాంబ



**ఆలూరు రూరల్, జూలై 1, ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ ఆది పరాశక్తి స్వరూపిణీ శ్రీ మహాయోగి మంగమాంబ దేవి అని కరిడిగుడ్డం దేవస్థాన కమిటీ, భక్తమండలి సభ్యులు, గ్రామ పెద్దలు అన్నారు. సప్తభజన ఆరాధన మహోత్సవంలో భాగంగా సప్తభజన జూన్ 30వ తేదీ నుండి జూలై 6వ తేదీ వరకు జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం మంగమాంబ దేవిని నెరణికి గ్రామం నుండి కరిడిగుడ్డం గ్రామం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అమ్మవారికి అభిషేకం, మహామంగళారతి తదితర పూజలతో పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలను ఉచితంగా పొందానికే జగనన్న సురక్ష



**చిలకలడోణ(మంత్రాలయం), జూలై 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ సేవలను ప్రజలకు ఉచితంగా అందించడానికే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలకలడోణ, కల్లుదేవకుంట గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పదకొండు రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. అయితే గతంలో ఈ సేవలు పొందాలంటే ప్రభుత్వానికి చలానా చెల్లించి సేవలను పొందేవారన్నారు. ప్రభుత్వం నూతన ఆలోచన విధానంలో భాగంగా ప్రతిగ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఆరోజే ప్రజలకు అవసరమైన సేవలను ఎటువంటి చలానాలు కట్టకుండా ఉచితంగా అందిస్తున్నటు తెలిపారు. కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ పత్రాలు తదితర సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలియజేశారు. కాబట్టి ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రజలకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, తహశిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ మణిమంజరి, ఈఓఆర్‌డి ప్రభావతి, పిఆర్‌ఏఈ నరసింహులు, ఏపిఓ తిమ్మారెడ్డి, ఏపిఎం జయశ్రీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మిభాయి, ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు, వైసిపి నాయకులు విఖ్యాత్‌రెడ్డి, ఎంపిటిసి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## అ రెండు గ్రామాల చిరకాల కోర్కెను నేరవేర్చించిన కాటసాని



**బిజినవేముల(కోవెలకుంట్ల, జూలై 1, ప్రభాతవార్త :** క తరాలు మారిన, ఎంత మంది నాయకుల వచ్చిన గెలిచి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టిన కూడా అ రెండు గ్రామాల తలరాలు మాత్రము మార్చలేదు. కాని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంఎల్ఎ కాటసాని జుర్రేరుపై వంతెన నిర్మిణమునకు భూమి పూజ చేయించారు. వివరాలోకి వెళ్లితే గతంలో కోవెలకుంట్ల నియోజక వర్గంనుండి ఎంతో మంది శాసన సభ్యులుగా ఎన్నికైనారు. ఇందులో ఒక ప్రముఖ వ్యక్తి ఉప ముఖ్యమంత్రగా, స్పీకరుగాపదవులు చేపట్టారు. అలాగే ఇదే నియోజక వర్గంలో సంజామల గ్రామానికి చెందిన వ్యక్తి యంపిగా ఎన్నికై కేంద్ర మంత్రి, గవర్నరుగా కూడా పని చేశారు అలాగే ఇదే నియోజకమునకు మరోక వ్యక్తి మూడు సార్లు ఎన్నికై హాట్రిక్ సాదించారు అలాగే మరోక వ్యక్తి ఇక్కడ నుండి రెండు పర్యాయిలు విజయం సాదించారు కాని ఎవరు అమడాల, బిజినవేముల గ్రామాల తలరాతను మార్చలేక పోయిరు. అయితే నియోజక వర్గ కనుమరుగై బనగానపల్లెగా అవతరి ంచిన పిదప రెండవ మార్లు విజయం సాది ంచిన కాటసానిరామిరెడ్డి ఎన్నికల సమయంలో తాను రెండు గ్రామాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి జుర్రేరుపై వంతెను నిర్మాణమునకు శనివారము శ్రీకారము చుట్టించారు అందులో బాగంగా మండల పార్టి అధ్యక్షులు బీమిరెడ్డి ప్రతాపరెడ్డి, వెలగటూరు సర్పంచు యల్‌విసుదాకరరెడ్డి అమడాల సర్పంచు, రెండు గ్రామాలకు చెందిన నాయకులతో భూమి పూజ చేయించారు మొత్తం ఎందరో వచ్చారు. మాటలు చెప్పారు. పని పూర్తి చేసుకుని వెల్లారు కాని ఎంఎల్ఎ కాటసాని రామిరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు గ్రామాల చిరకాల కోర్కెను తీర్చడము అ గ్రామాలు కాటసానికి దన్యవాదాలు చెప్పారు.

## వైసిపితోనే అభివృద్ధి సాధ్యం



**హాలహర్వి, జూలై 1, ప్రభాతవార్త :** వైసిపితోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్‌పిటిసి సభ్యుడు లింగప్ప, చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని అర్థగేరి, గూళ్యం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమనానికి నవరత్నాలు ప్రవేశపెట్టి అమ్మఒడి, రైతుభరోసా, జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ చేయూత తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే 96శాతం హామీలు నెరవేర్చారని వారు తెలిపారు. అలాగే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యాభివృద్ది చెందేలా నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారికి కుల, ఆదాయ, ఫ్యామిలీ మెంబర్ తదితర ద్రువపత్రాలను ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. అభివృద్దిని చూసి ఓర్వలేక టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. టిడిపి హయాంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పూర్తిస్థాయిలో టిడిపి ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి భూస్థాపితం అవుతుందని వైసిపి 175స్థానాల్లో గెలవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వినర్ భీమప్పచౌదరి, అర్థగేరి సర్పంచ్ గురుదాస్‌రెడ్డి, గూళ్యం సర్పంచ్ ఉలిగమ్మ, ఎంపిడిఓ ఆంటోని, తహశీల్దార్ మల్లికార్జున, ఈఓపిఆర్‌డి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శులు ఈరన్న, శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీకేలలో పంటబీమా జాబితా

**చాగలమర్రి, జూలై1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల రైతుభరోసా కేంద్రాల్లో ఖరీఫ్-2022 పంటల బీమా జాబితాలు ఉంచినట్లు మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు. శనివారం మండలంలోని మల్లెవేముల ఆర్బీకేను ఆయన తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్-2022లో పంట దిగుబడి ఆధారంగా పత్తి పంట 279మంది రైతులకు రూ. 88.8లక్షలు, ఉల్లి పంటకు 597 మంది రైతులకు రూ. 47.54లక్షలు అలాగే వాతావరణ బీమా కింద 450 మంది పత్తి రైతులకు రూ. 1.40కోట్లు, వేరుశనగ పంట వేసిన ఒక్కొక్క రైతు రూ. 33వేలు పంట బీమా త్వరలో రైతు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఈక్రాఫ్ నమోదు చేసుకున్నవారే ఈ పథకానికి అర్హులన్నారు. ఇందుకు సంబంధించిన పంటలబీమా జాబితాలను ఆర్బీకేల్లోని నోటీసు బోర్డులో అతికించామన్నారు. ఈ జాబితాల పై అభ్యంతరాలు ఉంటే రైతులు ఈనెల 4వ తేదిలోపు ఆయా ఆర్బీకేల్లో తెలియజేయాలన్నారు.

## జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారానికి నాంద్ధి

**ఆదోనిటౌన్, జూలై01, ప్రభాతవార్త ;** జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి నాంది అని ఆదోని వైఎస్సార్సీపీ యువనేత వై. జయమనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 3, 9 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదోని వైఎస్సార్సీపీ యువనేత వై. జయమనోజ్‌రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. అనుపమ పాల్గొన్నారు. 392 మందికి వివిధ సమస్యల పరిష్కారం చేస్తూ ఉచితంగా సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఏ వార్డు చూసినా వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే కనిపిస్తాయన్నారు. ప్రజలు ప్రభుత్వం పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంఈ, డిప్యూటీ తహసీల్దార్ వలీబాషా, మున్సిపల్ జేసీఎస్-2 కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, వార్డు ఇన్‌చార్జిలు ఎక్బాల్, గోవిందు, వార్డు కన్వీనర్లు, గృహసారథులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం



**కౌతాళం, జూలై01, ప్రభాతవార్త ;** మండలంలోని నది చాగి, గుడికంబాలి గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే వై.బా లనాగిరెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. నదిచాగిలో వలంటీర్ల ద్వారా జారీ చేసిన టోకెన్లకు 535 మంది లబ్ధిదారులకు అవసరమున్న వారికి ఆదాయ, కుల, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డులో చేర్పులు, మార్పులు చేయించారు. కొత్త రేషన్‌కార్డు రేషన్‌కార్డులో చేర్పులు, మార్పులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, వారం పది రోజుల్లో పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిఎజెపారు. నాయకులు రామన్నగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందుతున్నాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైసీపీ పార్టీని అధికారంలోకి తేవాలని, ఎమ్మెల్యేగా మరోసారి బాలనాగిరెడ్డిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రమణకాంతరెడ్డి, ఎంపీడీఓ సుబ్బరాజు, డీటీ రమేష్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శేషాద్రి, మండల కన్వీనర్ ప్రహ్లాద దేశాయ్, ఎంపీపీ అమరేష్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కో-ఆప్షన్ మెంబర్ మాబుసాబ్, ఎంపీటీసీ లింగన్నగౌడ, కన్వీనర్ కురువ ఆదెప్ప, మారెప్ప, పంచాయతీ కార్యదర్శి శివప్ప, వీఆర్వో పులిశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు, ద్విచక్రవాహనం ఢీ

**చాగలమర్రి, జూలై1, ప్రభాతవార్త:** మండలంలోని చిన్నబోధనం సమీపంలో రహదారి క్రాస్ వద్ద ఆళ్లగడ్డ ఐడియస్ ప్రైవేట్ పాఠశాల బస్సు, ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మిట్టపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు మరో వ్యక్తి మండలంలోని నేలంపాడుకు వెలుతుండగా ఆళ్లగడ్డ వైపు నుంచి వస్తున్న ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంలోని ఓబులేసు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన అతన్ని 108వాహనంలో ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## జగనన్న సురక్షతో ప్రజా సమస్యల పరిష్కారం

**దేవనకొండ, జూలై 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వైసిపి మండల సీనియర్ నాయకులు తెర్నేకల్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాలుగేళ్లలో వైసిపి పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో బ్యానర్ల రూపంలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఓ వైపు సంక్షేమం మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వైసిపి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ప్రతి ఏటా రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పంటల పెట్టుబడులకు రైతుభరోసా, ఉచిత పంటల భీమా ద్వారా పరిహారం అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వైసిపి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్యాపిలి, జూలై1(ప్రభాతవార్త):** జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి కోరారు. ప్యాపిలి పట్టణంలోని ఒకటవ, రెండవ సచివాలయాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష సర్వేలో గుర్తించిన వారికి వివిధ రకాల ధృవీకరణ పత్రాలను అందిస్తున్నామని తెలిపారు. అర్హత కలిగి ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి కూడ ప్రభుత్వ పథకాలను అందించడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను అందే విధంగా సేవలను అందించాలని కోరారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడంతో పాటు నియోజకవర్గం నుండి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజారిటితో ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడివో ఫజిల్ రహిమాన్, తాహసిల్దార్, ఈవోఆర్డీ బాలకృష్ణుడు, సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, డిప్యూటి తాహసిల్దార్ మారుతి తదితరులు పాల్గోన్నారు.

## వార్త కథనానికి స్పందన

### మురికికూపాలను తొలగించిన సర్పంచ్

**ప్యాపిలి జూలై1(ప్రభాతవార్త):** మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో గ్రామ పంచాయతీ ముందు నెలకొన్న అపరిశుభ్రత, సచివాలయ ఆవరణలో ఉన్న నీటి నిల్వల వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త కథనంగా ప్రచురించింది. ప్రభాతవార్తలో ప్రచురితమైన మురికికాలువను శుభ్రం చేయండి సారూ అంటూ వచ్చిన కథనంపై వెంగళాంపల్లె సర్పంచ్ శనివారం స్పందించి ట్రాక్టరు, ప్లోక్లైన్‌ను తీసుకుని వెళ్లి పంచాయితీ కార్యాలయ సమీపంలో ఉన్న చెత్తకుప్పలను తొలగించారు. అదే విధంగా సచివాలయ సమీపంలో ఉన్న మురికి కాలువలను శుభ్రం చేయించారు. పాఠశాలకు వెళ్ళాలంటే ముక్కులు మూసుకుని వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందని కథనాన్ని ప్రచురించిన ప్రభాతవార్తను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీ కార్యాలయ సమీపంలో అపరిశుభ్రత లేకుండ చర్యలు తీసుకోవడంతో పాటు మురికికాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలను క్రమం తప్పకుండ నిర్వహిస్తామని తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీ జెండాను ఎగురవేస్తాం - జిల్లా టీడీపీ అధ్యక్షులు

**చాగలమర్రి, జూలై1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని మాజీ జెడ్పీ చైర్మన్, నంద్యాల జిల్లా నూతన టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం స్థానిక టోల్‌ప్లాజా వద్ద గల అభి దాబా వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన మీద నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి అప్పగించడంతో కృతజ్ఞతగా పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రవేశపెట్టి మేనిఫెస్టోను రానున్న ఎన్నికల్లో అస్త్రంగా ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెస్తామన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో జిల్లాలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంతో ఏడు నియోజకవర్గాల్లో టీడీపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతుభరోసా కేంద్రాలు రైతులకు ఉపయోగపడడంలేదని, ఆర్బీకేల్లో నాణ్యమైన విత్తనాలు అందించడంగాని, రైతుల ఉత్పత్తులు కొనుగోలుచేసే పరిస్థితి లేదన్నారు. ప్రచార ఆర్భాటాలు తప్ప వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమిలేదన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం భూమా కుటుంబం ద్వారానే అభివృద్ధి చెందిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలను పంపిణీ చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. మేనిఫెస్టోలో హామీలు 99శాతం అమలుచేశామని ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఉచిత కబుర్లు చెబుతున్నారని అందులో కొన్ని శాతం కూడా పూర్తిగా అమలుపరచలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ నారాయణమ్మ, టీఎన్‌టీయు రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు, టీడీపీ నాయకులు నాగశేషు, భాస్కర్‌రెడ్డి, పవన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీడీపీ సీనియర్ నాయకుడు ఉలిగయ్య జన్మదిన వేడుకలు



**కౌతాళం, జూలై01, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో శనివారం మంచికి మారుపేరుగా నిలిచిన మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు, కార్యకర్లఉ, నందమూరి అభిమానుల మధ్య కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఉన్నా చెదరని చిరునవ్వు, ప్రత్యర్థులను సైతం సలాం కొట్టే మంచితనం ఉలిగయ్యకే సొంతమని చెప్పారు. కార్యకర్తల మీద చూపించే ప్రేమ, అభిమానం, గౌరవం అలాంటి గుణం ఉన్న మా ఆరాధ్య దైవం ఉలిగయ్య అని చెప్పారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహామూర్తి స్వామి, నీలకంఠరెడ్డి, కురువ వీరేష్, గుండప్పయ్య, మూకన్న, రమేష్, బూడదొడ్డి రసూల్, చంద్రన్న, కార్తికి తాత, మారెప్ప, రామంజి, కృష్ణ, అమ్ముమలీ, గురు, రహిమాన్, తాయన్న, మేఘనాథ్, నాగరాజ్, శ్రీరామ్, అంజి, శ్రీరామ్, గొట్టయ్య, మైబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

**ప్యాపిలి జూలై1(ప్రభాతవార్త ):** టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని మండల టిడిపి ఇన్‌చార్జీ ధర్మారం పెద్దనాగిరెడ్డి అన్నారు. పట్టణంలోని పలు కాలనీలలో శనివారం ఇంటింటికి వెళ్లి టిడిపి మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో డోన్ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజారిటితో గెలిపించి పచ్చజెండాను ఎగురవేస్తామని స్పష్టం చేశారు. గ్రామాలలో, పట్టణాలలో సమస్యలు లేకుండ చేస్తామని చెప్పిన వైకాపా ప్రభుత్వం పథకాల అమలులో జిమి క్కులు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని ధ్వజమెత్తారు. పలు కాలనీలలో సిసిరోడ్లు, డ్రైనేజి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వైకాపా ప్రభుత్వహయంలో కరెంటు, బస్సు చార్జీలను పలుమార్లు అధికంగా పెంచడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థికభారాన్ని మోపుతున్నదని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికలలో నియోజకవర్గంలోనే ప్యాపిలి మండలం నుండి టిడిపికి అత్యధిక మెజారిటిని ప్రజలు అందించాలని కోరారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దశల వారీగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. వింత నిబంధనలు, అంక్షలతో ప్రభుత్వ పథకాలలో కోతను విధిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో వైకాపా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గద్దం అంకిరెడ్డి, టిడిపి నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గోల్ల రామ్మోహన్, గండికోట రామసుబ్బయ్య, మెట్టుపల్లె సుదర్శన్, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, చిన్నసుంకయ్య, గండికోట చల్లా వీరాంజనేయులు, ఖాజాపీరా, ఎస్.కె.వలి, కొంగనపల్లి మధు, మౌలాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**
**O. A. No. 329 of 2020**

Between :
**Bank of Baroda,** Nandyal Branch, Kurnool Dist. Rep by its Authorised Officer **...Applicant**

And

**M/s. Star Agri Warehousing Collateral Management Ltd & others**
**... Defendant/s**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**44. Mr. Mandla Swamy Reddy**
s/o Late Sri.Mandla Ushen Reddy H.No.4-136, Talamudipi Village, Midthur Mandal, Kurnool Dist
**45. Mr. Mandla Venkata Rami Reddy**
s/o Late Sri.Mandla Ushen Reddy H.No.4-136, Talamudipi Village, Midthur Mandal, Kurnool Dist
**46. Mrs. Wudaru Tholasamma**
D/o Late Sri.Mandla Ushen Reddy H.No.4-136, Talamudipi Village, Midthur Mandal, Kurnool Dist
**...Defendant/s**

Please take the summons in the above **O.A. No. 329/2020** filed by the applicant for recovery of money of **Rs.4,5019,847/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 31/07/2023.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are directed to appear before this Tribunal at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or through an Advocate and file Written Statement on **31/07/2023 at 10.30 a.m.** and show cause as to why reliefs prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and seal of this Tribunal on this day 28th of June, 2023.**

*(By order of the DRT-II, Hyderabad)*

**Signature of the Officer Authorized to issue Summons**

# చిన్నారికి అరుదైన చికిత్స




## 6 నెలల పసికందు చిన్నారికి అరుదైన చికిత్సతో ప్రాణాలు దక్కించిన వైద్యులు

**నంద్యాల, జూలై, 1, ప్రభాతవార్త:** అతితక్కువ బరువుతో 630 గ్రాములతో ఆరున్నర నెలలకే జన్మించిన పసికందుకు ప్రాణం పోసిన సంఘటన నంద్యాల సిసింద్రీ అసుపత్రిలో చోటుచేసుకుంది. వైద్యులు డాక్టర్ల దినోత్సవం నాడు ఒక అద్భుతమైన చికిత్సనుచేసి ప్రాణాలు నిలబెట్టడంతో అందరు అభినందించారు. వివరాల్లోకి వెళ్లితే ఆళ్లగడ్డ నివాసి హైమావతి అనే గర్భిణికి బిపి అదుపులో లేకపోవడం తల్లిగర్భంలో ఉన్న శిశువుకు రక్తప్రసరణ మందగించడంతో అత్యవసర పరిస్థితుల్లో అరున్నర నెలలకే డాక్టరు లక్ష్మీ సౌజన్య బృందం కాన్పుచేయడం జరిగింది. అనంతరం ఆ చిన్నారిని నంద్యాలలోని సిసింద్రి చిన్నపిల్లల అసుపత్రిలో 70 రోజులు నియోనాటాల్ ఐసియులో చికిత్స చేసి దాదాపు 30 రోజులు వెంటిలెటర్ చికిత్స అందించి ప్రాణపాయం నుంచి డాక్టర్లు డా.సరేంధ్రనాధ్‌రెడ్డి, డా.మధుసూదన్‌రెడ్డిలు జీవం పోశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా 62 మంది నెలలు నిండ కుండా జన్మించినా మరియు కేజికన్నా తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు మెరుగైన చికిత్స అతితక్కువ ఖర్చుతో అందించగలిగామన్నారు. నంద్యాల చుట్టుపక్కల గ్రామాలైన ప్రజలకు ఈ అరుదైన సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం వెలుగోడు నివాసి రేస్మా అనే గర్భిణికి డా.రాధికా బృందం ఏమర్జేన్సీ ద్వారా ప్రసవం చేశారు. కాన్పులో జన్మించిన 670 గ్రాముల బరువు ఉన్న నవజాతి శిశువును 45 రోజుల పాటు ఈ సిసింద్రి చిన్నారుల ఆసుపత్రిలో ఎన్ఐసియులో ఉంచి వైద్యసేవలు అందించామన్నారు. ఇప్పుడు ఆ శిశువు అన్ని విధాలుగా ఆరోగ్యంగా సాధారణంగా ఎటువంటి ఎదుగుదల లోపాలు లేకుండా ఉన్నారని వైద్యులు తెలిపారు. డా.సురేంద్రనాద్‌రెడ్డి, డా.మధుసూధన్‌రెడ్డిల పర్యవేక్షణలో ఈ అసుపత్రి ప్రాంగణం ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు. సమావేశంలో వివిధ ప్రాంతాల వైద్యులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అధికారులు

**:- జిల్లా అధికారులతో వాగ్వివాదానికి దిగిన విద్యార్థి సంఘాల నాయకులు**

**హొళగుంద,జూలై 1,ప్రభాతవార్త :** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100మందికి పైగా విద్యార్థులకు భోజనం అందలేదని శనివారం పత్రికల్లో కథనాలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా కలెక్టర్ సృజన ఆదేశాల మేరకు జిల్లా డిఈఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్(ఏడి) శ్యామ్యూల్ పాల్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలకు తనిఖీకి వచ్చిన అధికారులతో ఏఐఎస్ఎఫ్,టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు కాసేపు వాగ్వివాదానికి దిగారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాము వచ్చామని జిల్లా ఉన్నతాధికారులు విద్యార్థి సంఘాల నాయకులకు చెప్పడంతో సద్దుమణిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు మద్యాహ్న భోజనం ఇంకోసారి ఇలా జరుగకుండ చర్యలు తీసుకుంటామని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను కొన్ని రోజుల్లో 16మంది ఉపాధ్యాయులను నియమించి తీరుస్తామన్నారు. విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండ చూస్తామన్నారు. పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న మైదానాన్ని శుభ్రపరిచే చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో సమస్యలు జిల్లా కలెక్టర్,జిల్లా డిఈఓల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

**విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాడుతాం :-** విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు పోరాడుతామని



ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్,టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున,టిఎన్ఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు సురేష్‌శెట్టి, టిడిపి దిడ్డి తిక్కస్వామిలు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలపై జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో 16మంది ఉపాధ్యాయులను నియమిస్తామని,మద్యాహ్న భోజనంలో ఇంకోసారి ఇలా జరుగకుండ చర్యలు తీసుకుంటామని,అపరిశుభ్రంగా ఉన్న పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేయిస్తామని,విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండ చూస్తామని బాత్‌రూంలు,టాయిలెట్ రూంలు కూడా శుభ్రం చేస్తామని చెప్పడం జరిగిందని ఈ సమస్యలను జిల్లా కలెక్టర్,డిఈఓకి కూడా తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింద న్నారు. నాయకులు అమీర్,మల్లి తదితరులు పాల్గొన్నారు.

## అమడాల్లో కంపును తొలగించిన అదికారులు



**కోవెలకుంట్ల,జూలై 1,ప్రభాతవార్త :** అమడాల గ్రామము లోని తెలుగు పేటలో కంపును ఎట్టకేలకు అదికారులు శుభ్రపరచి కప్ప చేసి దానికి నిప్పు పెట్టి స్వచ్ఛభారత్‌ను చేపట్టారు.శుక్రవారము వార్తలో కంపు కొట్టుతున్న అమడాల అనే శీర్షికను ప్రదానముగా ప్రచురించారు.దీనికి స్పందించిన పంచాయితీ సెక్రటరీ అన్వరు భాషా శనివారము అమడాలో స్వచ్ఛ బారత్ చేపట్టారు. తెలుగు పేటలో ఉన్న కంపును తొలగించి అక్కడి కాలనీ వాసులకు రోగాలు రాకుండా చర్యలు చేపట్టారు. ప్రస్తుతము కాలనీలోనివీది చాలా పరిశుభ్రముగా మారింది.

## అంధులకు అండగా బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్,జూలై1,ప్రభాతవార్త:** బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రతినెల 1వ తేదిన తన సొంత నిధులతో అంధులకు పెన్షన్లు పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్న విషయం అందరికి తెలిసిందే.తన తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి,బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం 14 సంవత్సరాల క్రితం అంధులకు పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు.అప్పటి నుండి నేటి వరకు ప్రతినెల 1వ తేదినే క్రమం తప్పకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగానే జూలై నెల కొత్తగా మరో ఇద్దరు అంధులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.దీంతో మొత్తం 162మంది అంధులకు ఒక్కొక్కరికి రూ.500ల చొప్పున మొత్తం రూ.81వేలు శనివారం పంపిణీ చేయడం జరిగిందని బీసీ రాజారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఒక్క బనగానపల్లె నియోజకవర్గమే కాకుండా ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి వందశాతం అంధత్వం కలిగి ఉండి తనను సంప్రదించినవారందరికి పెన్షన్లు మంజూరు చేశామన్నారు.దూరప్రాంతాల్లో ఉండి బనగానపల్లెకు రాలేనివారికి మనీఆర్డర్ ద్వారా పెన్షన్ డబ్బులు పంపిస్తున్నామన్నారు.నేటి సమాజంలో అంధులను ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందన్నారు.అంధత్వం శరీరానికేగాని మనస్సుకు కాదన్నారు.అంధులు కంటితో చూడలేకపోయినా మనస్సుతో గ్రహించుకునే శక్తి సామర్థ్యాలు సంపూర్ణంగా ఉంటాయన్నారు.ప్రతిఒక్కరు అంధులను చిన్నచూపు చూడకుండా వారికి అండగా నిలిచి చేయూతనివ్వాలని కోరారు.కంటిచూపు లేదని అంధులు బాధపడకుండా మనోనేత్రంతో లోకాన్ని ఊహించుకుని జీవితంలో ముందుకు సాగాలన్నారు.అంధులు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధించగలుగుతారన్నారు. అంధత్వం గురించి బాధపడకుండా మనోధైర్యంతో ఉన్నత విద్యను అభ్యసించి మంచిస్థాయిలో నిలబడి అందరికి ఆదర్శంగా నిలవాలని బీసీ రాజారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,బొబ్బల మహేశ్వరరెడ్డి,బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీజీనగర్‌లో కాలువలు, డ్రైనేజీలు నిర్మించాలి



**కర్నూలు న్యూసిటీ, జూలై, 1, ప్రభాతవార్త:** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ వార్డు ఎల్బీజినగర్ నందు డ్రైనేజీ లేక ప్రజలు రోగాలకు గురవుతున్నారని పలుమారుల ఎబ్బీనగర్ వాసులు అధికారులకు, ఎమ్మెల్యేలకు విన్నవించగా స్పందించిన అదికారులు డ్రైనేజి నిర్మిస్తామని గత నెల 5 2023 తేదిన రూ.37 లక్షలతో కాల్వల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తు శిలాఫలకం వేశారు. ఇంతవరకు డ్రైనేజి నిర్మించడం లేదని రాయలసీమమాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరత్నం మాదిగ పురపాలకశాఖ మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇకనైనా కాలనీ వాసులకు కాల్వలు నిర్మించి ప్రజల ఆరోగ్యాలను కాపాడి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమసుందరం మాదిగ, బంగారుపేట సామేల్ మాదిగ, మాలమహానాడు నాయకులు మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు మొక్కలు నాటుదాం

**:- మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్ కృష్ణమ్మ**



**ఆదోని రూరల్,జూలై 1,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు మొక్కలు నాటి ఆదోనిని సుందరవనంగా మార్చుకుందామని రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్ కృష్ణమ్మ అన్నారు. శనివారం గుడిసె కృష్ణమ్మ జన్మదినం సందర్భంగా తన స్వగృహం నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడిసె కృష్ణమ్మకు నాయకులు,అభిమానులు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ పెళ్లి రోజు,పుట్టినరోజు లాంటి సందర్భాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుదామన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

**:- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోని రూరల్,జూలై 1,ప్రభాతవార్త :** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం 104 బసాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ప్రభుత్వం నుండి ఉచితంగా సర్టిఫికేట్లను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సొంత పార్టీలు పెట్టి గెలిచింది ఒకరు ఎన్‌టిఆర్ తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి చేసిన గుర్తు ఏముందని ఉంటే చెప్పాలన్నారు. ఆదోనికి మెడికల్ కాలేజ్,డిగ్రీ కాలేజ్,పాలిటెక్నిక్ కాలేజ్ మంజూరు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరిని సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్,తహశీల్దార్ వెంకటలక్ష్మి,ఎంపిడిఓ గీతావాణి,మండల సోషల్ మీడియా ఆఫీసర్ తదితరులున్నారు.

## ఇది ప్రజాప్రభుత్వం - ఎమ్మెల్యే



**చాగలమర్రి,జూలై1,ప్రభాతవార్త:** ఇది ప్రజాప్రభుత్వమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసమే పనిచేస్తున్నారని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.శనివారం చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో 1వ సచివాలయంలో అర్హులకు సంక్షేమ పథకాలు,సేవలు అందించే ప్రక్రియ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నెలరోజుల పాటు ఉచితంగా సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.గతంలో సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టు ప్రజలు తిరిగిన కూడా సర్టిఫికెట్లు అందేవికాదన్నారు.ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ప్రభుత్వమే ఇంటింటికి అధికారులను,వలంటీర్లను పంపించి ఏ కుటుంబానికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలను పొందనివారిని గుర్తించడం జరుగుతుందని అలాంటి వారికి 11సేవలను ప్రభుత్వం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.నెలరోజుల పాటు అధికారులు సాయంత్రం వరకు సచివాలయాల్లోనే క్యాంప్ నిర్వహించి ఏ రోజు పత్రాలను ఆ రోజు ప్రజలకు అందిస్తారన్నారు.గత ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు చేసినా కూడా ఫలితం ఉండేదికాదన్నారు.ఇన్ని సేవలను మనకు అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు చైర్మన్ రాఘవరెడ్డి,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం,తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంపిడివో మహబూబ్ దౌలా,డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్,ఈవో ఆర్డీ సుదర్శన్‌రావు,నాయకులు గణేష్‌రెడ్డి,దేవేంద్ర నాథ్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి,వెంకటరమణ,ఖాదర్ బాషా,బురానుద్దీన్,కరీముల్లా,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాకీర్,ఎంపిటిసి ఫయాజ్,సర్పంచ్‌లు దస్తగిరిరెడ్డి,గోవింద య్య,సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు,బొల్లవరం శ్రీనివాసరెడ్డి,నరసింహారెడ్డి,వార్డు సభ్యులు,సచివాలయ సిబ్బంది,గృహసారథులు,మహిళా పోలీసులు,మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం కోసమే జగనన్న సురక్ష -ఎర్రకోట జగన్



**నందవరం, జూలై, 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజా సంక్షేమ కోసమేనని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే తనయుడు, వైకాపా సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని మాచాపురం, గురజాల గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల నియోజకవర్గ కన్వీనర్ జే శివారెడ్డి గౌడ్, స్థానిక రెవిన్యూ అధికారి నిత్యానంద రాజు, రఘువీరా, మండల పరిషత్ అధికారి దశరథ రామయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముందుగా గ్రామంలో నిరుపేదలకు ఉచిత సర్టిఫికెట్స్ పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహసారథులు, కన్వీనర్లు, వాలంటీర్లలతో కలిసి సచివాలయాల ద్వారా గుర్తించిన సమస్యలతో పాటు సురక్ష కార్యక్రమంలో జూలై 31 వరకు ప్రతిరోజు ప్రతిఇంటి ముంగిటకు వెళ్లాలని సూచించారు. వాలంటీర్ల, పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలన్నారు. సచివాలయ అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో నందవరం ఎస్ఐ తిమ్మయ్య, ఏఓ కృష్ణమూర్తి, ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, మాచాపురం సర్పంచ్ కిష్టప్ప, వైసీపీ నాయకులు కోటేశ్వర, గాలెన్న, చంద్రశేఖర్, పరమట గేరి గోపాల్, గురుజాలలో ఈశ్వరస్వామి, రామలింగేశ్వర మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్ వీరస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు నవ్వారు - నేడు యుగళంతో శరీరంలో వనుకు పట్టుతుంది-బిసి



**నంద్యాల,జూలై 1,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలననుండి యువతను రక్షించడానికి నారాలోకేష్ చేపట్టిన యువగళము పాదయాత్రనుచూఇ నవ్వాలరు నేడు లోకేష్‌ను చూస్తుంటే వైసిపి నాయకులకుశరీరంలో వనుకు పుట్టుతున్నదని నెల్లూరు, ఒంగోలు జిల్లా తెలుగు దేశం పార్టి కోఅర్డినేటరు మాజీ యంయల్ఎ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. యువగళం పాదయాత్ర నేడు నెల్లూరు రూరల్‌లోకి ప్రవేశిస్తున్న దృశ్య స్థానిక శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీదరరెడ్డితో బిసి సమావేశము అయ్యారు.ఈసందర్బముగా అయన మాట్లాడుతూ మా నాయకుడిన చూస్తే ఇప్పుడు వైసిపి నాయకులకు గుండెల్లో రైలు పరిగెత్తుతున్నాయని చెప్పారు. మొదటి మా పాదయాత్రనుఅవహేళన చేశారు.దానికి అడుకునేందుకు ఎన్నో కుట్రలు చేశారు చివరకు బూజు పట్టిన జీవిఓను కూడాతెచ్చారు అయిన నీలాగా మా యువ నాయకుడు వారానికి 4 రోజులు పాదయాత్ర కాదు చేస్తున్నది ఏకంగా వారమంతా ప్రజల మద్యనే తిరుగుతున్నాడని చెప్పారు. యాత్ర ప్రారంబించి కేవలము 8 రోజులు మాత్రమే విరామం తీసుకున్నాడని చెప్పారు ఎక్కడ చూసి ప్రజలకు బ్రహ్మరథము పట్టుతున్నారని చెప్పారు.మీ జిల్లాలోనే జనంకేరింతలు కొట్టినతీరు చూసి మీ శరీరంలో వనుకు పట్టుతుందని చెప్పారు. మీరువైనాట్ 175 నే వారు కాని పాదయత్రను చూసి అది మరచి పోయి వ్యక్తిగత దూషనకు దిగుతున్నారని అరోపించారు.ఇక మీ అటలు సాగవు, మీరు పెట్టే,బుట్టా సర్దుకుని రడీగాఉండాలని వైసిపి నాయకులు బిసి సూచి ంచారు.

## మీకు సంక్షేమ పథకాలు అందించేందుకే సురక్ష-కాటసాని



**కోవెలకుంట్ల,జూలై 1,ప్రభాతవార్త :** అందరికి మా ప్రభుత్వం చేపపట్టిన సంక్షేమ పలాలు అందించడానికే జగనన్న సురక్ష కార్యక్రమంతో మీ వద్దకే వస్తున్నామని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి చెప్పారు. శనివారము మండల కేంద్రమైన సంజామలలో మండల పరిషత్ కార్యాలయం జగనన్న సురక్ష కార్యక్రమము నిర్వహించారు ఇందులో యంయల్ఎ పాల్గొన్నారు.ఈ సందర్భముగా 103మంది అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం ప్రమాణ పత్రాలను అందించారు. ఈసందర్భముగా యంయల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల,మత వర్గ బేదాలు లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెప్పారు. అయితే అర్హుత ఉండి కూడా ఏ కారణము చేతనైన సంక్షేమ పలాలు అందిక పోతే నేడు మీ ఇళ్లవద్దకే అందరు వస్తున్నారు.జగనన్న సురక్షలో దరఖాస్తు ఇవ్వాలని చెప్పారు. అది అమోద యోగ్యము అయితే దానిని అక్కడిక్కడే పరిసాకరము చేస్తామని చెప్పారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమము నెల రోజుల పాటు జరుగుతుందని చెప్పారు.నిత్యము ప్రజల కోసం కష్టపడే మనేముఖ్యమంత్రిని మనము తిరిగి ముఖ్యమంత్రిన చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి పార్టి రాష్ట్ర అదనపు కార్యదరి గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి,స్పెషల్ అఫీసరు వెంకటశివ,యంపిడిఓ నాగకుమారు, తహశీలుదారు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలపై ఆకస్మిక దాడులు

**:-రూ.16.91 లక్షల విత్తనాలు సీజ్**

**తుంగభద్ర(మంత్రాలయం),జూలై 1,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని విత్తనాల దుకాణాలపై అధికారులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఏడిఏ వెంకటేశ్వర్లు,ఏఓ(డిఆర్‌సి) శశిధర్‌రెడ్డిలు ఈ దాడులు నిర్వహించారు.మండల పరిధిలోని మాలపల్లి,తుంగభద్ర గ్రామాల్లోని దుకాణాలను తనిఖీ చేశారు.మాలపల్లి గ్రామంలో ఉన్న ఉరుకుంద ఈరన్న ట్రేడర్స్‌లో రూ.1,99,553,నందీశ్వర ట్రేడర్స్‌లో రూ.1,96,918 అదేవిధంగా తుంగభద్ర గ్రామంలో ఉన్న సిద్ధి వినాయక ట్రేడర్స్‌లో రూ.8.22 లక్షలు,వీరభద్ర ట్రేడర్స్‌లో రూ.4.12 లక్షలు మొత్తం రూ.16,91,511 విలువచేసే విత్తనాలను సీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.ఇందులో పత్తి,మిరప,కంది,వరి,సజ్జ,ఆముదం పంటల విత్తనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. వీరావెంట మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులందరికి లబ్ది



**శిరివెళ్ల, జూలై, 1, ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఏరాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజాసంక్షేమార్థం జగనన్న సురక్ష అనే వినుత్నమైన విప్తవాత్మక కార్యక్రమాన్ని అమలు చేశారని సర్పంచ్ పెద్ది రమణయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని మహాదేవపురం గ్రామ సచివాలయంలో శనివారం సర్పంచ్ పెద్ది రమణయ్య అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో ప్రజల వినుతులను సంతృప్తిస్థాయిలో పరిష్కరించడం ఏ ఒక్కరు మిగిలిపోకుండా అర్హులందరికి వివిధ పథకాల ద్వారా లబ్దిచేకూర్చే లక్ష్యంతో జగనన్నకు చెబుదాం అనుబంధ కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన జగనన్న సురక్ష ద్వారా సచివాలయాల వారిగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ పథకాలు అందనివారు వివిధ రకాల సర్టిఫికెట్లు పొందిన వారికి లబ్దిచేకూర్చివిధంగా ఈఅవకాశాన్ని మన ముఖ్యమంత్రి కల్పించారని సర్పంచ్ పెద్ది రమణయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు



**పాణ్యం, జూలై, 1, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సచివాలయం-1 అవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడికి అర్హత మేరకు తప్పనిసరిగా సంక్షేమ పథకాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం మండల అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకమిటీ అయా గ్రామాల్లో పర్యటించి లబ్దిదారుల వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. అలాగే అయా గ్రామ వార్డుల్లో ఉచితంగా కులం, ఇంకమ్, బర్తు, డెత్ తదితర సర్టిఫికెట్లు ఉచితంగా ప్రజలు పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఉశేన్‌బి, తహశీల్దార్ మల్లిఖార్జునరెడ్డి, ఎంపిడిఓ దస్తగిరి, సర్పంచ్ మేకల పల్లవి, ఉపసర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి, వైసీపీ నాయకులు కరుణాకర్‌రెడ్డి, చందమామ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహాస్వామి ఆలయ హుండి లెక్కింపు

**శిరివెళ్ల, జూలై, 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహాదేవపురం గ్రామ పంచాయితీ సమీపంలో గల అటవీప్రాంతంలో వెలసిన సర్వనరసింహాస్వామి ఆలయ అధికారులు శనివారం హుండిని లెక్కించారు. హుండి లెక్కింపులో సర్వనరసింహాస్వామికి రూ.1.70 లక్షల ఆదాయం లభించిందని ఇఓ నరసయ్య పేర్కొన్నారు. ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు హుండి లెక్కింపులో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రమణయ్య, ఆలయ చైర్మన్ రామాంజనేయరెడ్డి, ఆలయ ఇన్స్‌స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పద్మశాలీలు చేనేతలకు ప్రభుత్వం పెద్దపీట



**కల్లూరు, జూలై, 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పద్మశాలీయులకు, చేనేతలకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టరుగా నియమించబడ్డ పాలకుర్తి బోడ రమేష్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం బోడ రమేష్ కర్నూలు ఎంపీ డా.సంజీవ్ కుమార్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పద్మశాలీ డైరెక్టరుగా నియమింపబడ్డ రమేష్‌ను ఎంపీ అభినందించారు. ఈసందర్భంగా బోడ రమేష్ మాట్లాడుతూ నన్ను డైరెక్టరుగా నియమించినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో పద్మవాలిలకు చేనేతలకు ఆర్థిక రాజకీయ సామాజికంగా ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన తెలిపారు. పద్మశాలీయులకు, చేనేతల అభివృద్ధికి కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో వెంటనే సమస్యలు పరిష్కారం -ఎమ్మెల్యే



**వెలుగోడు,జూలై 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష ద్వారా వెంటనే సమస్యలు పరిష్కారం అవుతాయని అందులో భాగంగా 11 రకాల సేవలు ఉచిత సర్వీసుల ద్వారా ఇవ్వడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అబ్దుల్లాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హులైన వారికి సర్టిఫికెట్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అంధిస్తున్నామని, దాదాపు రాష్ట్రంలో 99శాతం పథకాలు ప్రజలకు అందాయని మిగిలిన 1శాతం వారికి నెల రోజుల పాటు జరిగే జగనన్న సురక్ష ద్వారా అంధించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారు అందరు సద్వినియోగం చేసుకోవచ్చునని, వాలెంటీర్లు మీ ఇంటి వద్దకే వచ్చి పేపర్లు తీసుకొని పరిష్కారం దిశగా అడుగులు వేస్తారని ఆయన తెలిపారు. జగనన్న సురక్షలో 158 మంది సమస్యలు తెలుపగా 152 పరిష్కారం అయినట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎం.పి.డి.ఓ. అమానుల్లా, ఎం.పి.పి.లాలం రమేష్, మండల నాయకులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఎమ్మెల్యే శిల్పా జన్మదిన వేడుకలు :** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి జన్మదిన వేడుకలను అబ్దుల్లాపురం గ్రామంలో వెలుగోడు సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైకాపా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి సంభరాలు చేసుకున్నారు.